

RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైలీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18 | సంచిక : 90 | Vol : 18 | Issue : 90

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, ఆదివారం 31 మే 2026
Karimnagar, Sunday 31 May 2026

పేజీలు : 08 | వెల రూ : 4-00

Pages : 08 | Price : 4-00









## కత్తి నీడన జననం

- భారీగా పెరుగుతున్న సిజేరియన్ ప్రసవాలు
- తెలంగాణ టాప్, ఏపీ సెకండ్...
- కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడి


పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : ఇండియాలో సిజేరియన్(సి–సెక్షన్) ప్రసవాల సంఖ్య మునుపెన్నడూ లేని విధంగా భారీగా పెరిగింది. తాజాగా విడుదలైన 'జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-2023–24' నివేదిక ప్రకారం, దేశంలో జరుగుతున్న మొత్తం ప్రసవాలలో 27.2 శాతం డెలివరీలు సిజేరియన్ల ద్వారానే జరుగుతున్నాయి. అంటే దేశంలో పుడుతున్న ప్రతి నలుగురు పిల్లలలో ఒకరు శస్త్రచికిత్స ద్వారానే జన్మిస్తున్నారు. గత సర్వే (చీఖీనూ–5, 2019–21)లో ఈ రేటు 21.5 శాతంగా ఉండగా.. ఇప్పుడు అది మరింత ఆందోళనకరంగా పెరిగింది. ప్రైవేట్ ఆరోగ్య రంగంలో ఈ పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో జరుగుతున్న ప్రసవాలలో ఏకంగా 54.1 శాతం సి–సెక్షన్లే కావడం గమనార్హం. గతంలో ఇది 47.4 శాతంగా ఉండేది. దీనికి భిన్నంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య ఎక్కువగా ఉంది. ప్రభుత్వ రంగంలో సిజేరియన్ల రేటు కేవలం 16.9 శాతంగా మాత్రమే నమోదైంది. అటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల

(మిగతా 2లో...)

## సీక్రెట్ వ్యూహం

- హోర్ముజ్ జలసంధి మూసివేసినా ఆగని భారత నౌకలు
- విదేశాంగ శాఖ సమన్వయంతో సురక్షితంగా ప్రయాణం
- ప్రస్తుతం హోర్ముజ్‌లో 13 భారతీయ నౌకల ప్రయాణం

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నడుమ ప్రపంచంలోనే అత్యంత కీలకమైన సముద్ర చమురు రవాణా మార్గం హోర్ముజ్ జలసంధి దాదాపుగా దిగ్బంధనంలోనే ఉంది. ఫిబ్రవరి 28వ తేదీన ఇరాన్ యుద్ధంలోకి ప్రవేశించినప్పటి నుంచి ఈ సముద్ర మార్గం గుండా రవాణా స్తంభించిపోయింది. దీంతో ప్రపంచ ఇంధన మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. అలా ఇంధన ధరలు ఆకాశాన్ని అంటగా.. ఏప్రిల్ 9వ తేదీన తాత్కాలిక కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. అయినప్పటికీ ఈ జలసంధి గుండా నౌకల రాకపోకలు ఇప్పటికీ తీవ్రంగా ప్రభావితమవుతూనే ఉన్నాయి. ఇలాంటి అత్యంత (మిగతా 2లో...)



## 9 మంది ఉగ్రవాదుల అరెస్టు

- పాక్ ఐఎస్ఐ, దావూద్ ఇబ్రహీంతో లింకులు..
- ఢిల్లీ, ముంబైలలో దాడులకు వ్యూహం పన్నిన వైనం
- విమానా శ్రయాలు, రైల్వే స్టేషన్లే లక్ష్యంగా దాడులకు యత్నం
- భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు

7లో





## చిన్నకోడెపాక గజగజ

- యువకుల 'మైలపోలు' తీసిన దెయ్యం
- వదంతులతో ఊరంతా భయంభయం
- శ్మశానంలో యువకుల బర్త్‌డే వేడుకలు
- దయ్యం ప్రత్యక్షం... కేక్ కావాలని అడిగిందట
- అనంతరం యువకులపై దయ్యం దాడి
- సోషల్ మీడియాలో దయ్యం ఫొటోలు వైరల్
- కావాలనే దుష్ప్రచారం : పలువురి మండిపాటు
- వాళ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలంటున్న జనం

రేగొండ మే 30 (పీపుల్స్ డైరీ) : గోరి కొత్తపల్లి మండలం చిన్న కోడెపాక గ్రామంలో దయ్యం అంటూ కొంతమంది ప్రచార మద్యమంలో ఫొటోస్ ట్రోల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. కొంత మంది పోకిరిలు తెలిపిన వివరాలు ప్రకారం.. అర్ధరాత్రి... చిమ్మ చీకటి...చిన్న కొడిపాక గ్రామానికి దూరంగా ఓ ముగ్గురు యువకులు మద్యం మత్తులో జోగుతూ స్మశాన వాటికలో నిర్మానుష్యంగా ఉన్న ప్రాంతానికి...బర్త్ డే వేడుకలు అంటూ వెళ్లారట ఎప్పుడూ లేని విధంగా ఓ భయంకరమైన అనుభవం వారికి ఎదురైంది... హఠాత్తుగా జుట్టు విరబోసుకుని, భయంకరంగా ఉన్న నల్లటి రూపంతో ఓ స్త్రీ వారి వద్దకు వచ్చింది వీరిని ... రౌద్రంగా చూస్తూ అప్పుడప్పుడు నవ్వుతు బర్త్ డే నా నాకు కేక్ ఇస్తారా అంటూ అడిగిందట... రా... రావాలయ్యా... నువు కావాలయ్యా... రా, రా... అంటూ పాటలు పాడిందట ... ఈహఠాత్పరిణామంతో బిత్తరపోయిన ఆ యువకులు భయపడుతూనే ఎవ్వరు నువ్వు అని కూడా ప్రశ్నించ్చారట. బైక్ హెడ్‌లైట్ వెలుతురులో ఫోటోలు తీశారట.. సర్కులేట్ అవుతున్న ఫోటోలు అంత స్పష్టంగా లేవు... అయితే ఆ ఫోటోలు చూస్తే ఎవరైనా దడుసుకుని చావాల్సిందే... ఆ ఫోటోలు రాంగోపాలవర్మ దెయ్యం సినిమాలో కన్నా భయంకరంగా ఉన్నాయి... ఫొటో మాత్రం లైటింగ్ లేక చీకటిగా ఉంది కానీ, ఆ స్త్రీ ,రూపం చేతులు జుట్టు వారు సృష్టించిన బీభత్సం మాత్రం మధ్యమాల్లో తెగ ట్రోల్ అవుతుంది. తనంటే భయం లేకుండా ఫోటోలు, వీడియోలు తీస్తున్న ఆ ముగ్గురు యువకులపై ఆ స్త్రీ ఒక్క ఉదుటున వారిపై లంఘించిందట... (మిగతా 2లో...)

## అలైన్‌మెంట్ మార్పు...

- హైదరాబాద్-చెన్నై బుల్లెట్ రైలు రూట్ చేంజ్!
- కొత్త మార్గంలో హైస్పీడ్ రైలు కారిడార్..
- నల్గొండ జిల్లా మీదుగా కొత్త కారిడార్!
- తెలంగాణలో సగానికి తగ్గనున్న ప్రాజెక్టు దూరం

పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడును అనుసంధానించే అత్యంత ప్రతిష్టాత్మక 'హైదరాబాద్–చెన్నై హైస్పీడ్ రైలు కారిడార్' ప్రాజెక్టు రూట్‌లో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మీదుగా సాగే ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టు ఎలైన్‌మెంట్‌ను నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ మార్చింది. గతంలో తెలంగాణ పరిధిలో ప్రతిపాదించిన పాత మార్గాన్ని కాదని.. భౌగోళిక, ఆర్థిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొత్త రూట్‌ను ఖరారు చేశారు. ఈ కొత్త మార్గానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియ ప్రస్తుతం అత్యంత వేగంగా కొనసాగుతోంది.

తొలుత రూపొందించిన ప్రణాళిక ప్రకారం.. ఈ హైస్పీడ్ కారిడార్ తెలంగాణలోని శంషాబాద్‌లో ప్రారంభమై బాటసింగారం, (మిగతా 2లో...)



## అతడి దౌర్జన్యాలకు అంతం ఎప్పుడు?

**మాజీ ఆర్టీఐ కమిషనర్ కబ్జా పర్వం!**

**కలెక్టర్ తీర్పుకు విలువ లేదా...?**



- బాధితుడిపైనే ఎదురు కేసులు బనాయిస్తున్న కబ్జాకోరు
- ఎమ్మెల్యే సమక్షంలో ఒప్పందం చేసుకుని తోక ముడిచిన వైనం
- నేడు అక్రమ కేసులతో బరితెగింపు...!
- గత పాలనలో దగా.. ఇప్పటి ప్రభుత్వంలోనూ అదే అన్యాయం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం
- ఖమ్మం జిల్లా ఉసిరికాయలపల్లిలో సాగుతున్న రౌడీరాజ్యం..
- ఇప్పటికైనా అతడిపై పోలీసులు చర్యలు తీసుకోరా?
- ఆవేదన వ్యక్తంచేస్తున్న బాధితులు

పీపుల్స్‌డైరీ–కారేపల్లి : రాష్ట్రంలో పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా పేద రైతు తలరాత మారడం లేదు. 'పచ్చని పొలాలు.. రైతు రాజ్యాలు' అని మైకులు పగిలిపోయేలా నాయకులు చేసే ప్రసంగాలు కేవలం కాగితాలకే పరిమితమా? ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలో సాగుతున్న అన్యాయాలు చూస్తుంటే చట్టం ఉన్నది కేవలం సామాన్యులను పీడించడానికేనా అన్న అనుమానం కలగక మానదు. మాజీ ఆర్టీఐ కమిషనర్ శంకర్ నాయక్ సాగిస్తున్న అక్రమ భూకబ్జా దౌర్జన్యాలు, దానికి అధికారులు పరోక్షంగా ఇస్తున్న అండదండలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా పెను సంచలనంగా మారాయి. గత బిఆర్ఎస్ పాలనలో దగా.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అదే ఘోరం! బాధిత రైతు పచ్చిపాల భద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం....

తనకు గత ప్రభుత్వ హయాంలోనే తీవ్ర అన్యాయం జరిగిందని బాధిత రైతు పచ్చిపాల భద్రయ్య ఆవేదన వ్యక్తంచేశారు. సదరు కబ్జాదారుని వేధింపులకు బలవుతూ, నాటి పాలకుల అండ చూసుకుని నిందితుడు రెచ్చిపోతే.. న్యాయం చేస్తారని నమ్మి తెచ్చుకున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ తనకు అన్యాయమే (మిగతా 2లో)

## బలంగా పాకిస్థాన్ కరెన్సీ

- డీలాపడుతున్న భారత్ రూపాయి విలువ
- సంక్షోభం వేళ స్ట్రాంగ్‌గా దాయాది దేశం
- ఎందుకిలా జరుగుతుందో తెలుసా?

పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ : పశ్చిమాసియాలో ఉద్రిక్త వాతావరణం, ఇరాన్– అమెరికా యుద్ధం అలాగే ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు నేపథ్యంలో భారత రూపాయి విలువల క్షీణత కనిపిస్తోందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2026 ఆర్థిక సంవత్సరంలోనే రూపాయి విలువ 7 శాతానికి పైగా పడిపోయిందని చెబుతున్నారు. ముఖ్యంగా మార్చి, మే మధ్యకాలంలోనే 5 శాతం మేర వేగంగా పతనమైం దని వివరిస్తున్నారు. ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు విపరీతంగా పెరిగాయి. ఇవి భారత కరెన్సీపై తీవ్ర ఒత్తిడిని తీసుకొచ్చాయి.



(మిగతా 7లో...)

# అతడి దౌర్జన్యాలకు అంతం ఎప్పుడు?

(మొదటి పేజీ తరువాయి)

ఎదురవుతోందని భద్రయ్య కంటతడిపెట్టాడు. కబ్జాదారుడిని కటకటాల్లోకి నెట్టాల్సింది పోయి, బాధితుడినైన తన కుటుంబంపైనే అక్రమంగా కేసులు బనాయించి మానసిక క్షోభకు గురిచేస్తుండటం చూస్తుంటే, క్షేత్రస్థాయిలో ఉన్న కొందరు అధికారులు ఎవరి జేబులు నింపుకోవడానికి పనిచేస్తున్నారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు.

**కలెక్టర్, కోర్టు తీర్పును తుంగలో తొక్కిన అధికారులు!**

ఈ భూవివాదానికి సంబంధించి గతంలోనే జిల్లా కలెక్టర్ కోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. ఆధారాలన్నింటినీ పరిశీలించిన కలెక్టర్.. సదరు భూమి పూర్తిగా పట్టాదారుడైన పచ్చిపాల భద్రయ్యదేనని, ఆయనకే అనుకూలంగా స్పష్టమైన తీర్పునిచ్చినట్లు భద్రయ్య చెప్పారు. చట్టప్రకారం కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సిన రెవెన్యూ, పోలీస్ అధికారులు ఆ దిశగా అడుగు కూడా వేయలేదన్నాడు. కలెక్టర్ ఆదేశాల కంటే ఈ కబ్జాకోరు మాజీ అధికారి శంకర్ నాయక్ చెప్తున్న అబద్ధాలే అధికారులకు వేదవాక్యాలుగా మారాయా? అయిన బాధితుడు బాధపడ్డాడు.

**ఎమ్మెల్యే సాక్షిగా మాట తప్పిన శంకర్ నాయక్ బరితెగింపు!**

గతంలో ఇదే వివాదంపై స్థానిక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సమక్షంలో పెద్ద మనుషుల సమక్షంలో ఒక పంచాయతీ నిర్వహించినట్టు బాధితుడు భద్రయ్య తెలిపారు. ఆ నాడు ప్రజాప్రతినిధి మరియు పెద్దల ముందు తలవంచిన కబ్జాదారుడు శంకర్ నాయక్.. "నేను పచ్చిపాల భద్రయ్య భూమిలోకి వెళ్లను.. ఎటువంటి జోక్యం చేసుకోను" ఎమ్మెల్యే సాక్షిగా మాట ఇచ్చాడని తెలిపారు. అప్పట్లో తప్పు ఒప్పుకుని తోకముడిచిన ఈ కబ్జాకోరు, ఇప్పుడు మళ్లీ కొత్త ప్రభుత్వంలో తనకున్న పలుకుబడిని



ఉపయోగించి సామాన్య రైతునైన తనపైకి అక్రమ కేసులతో దండెత్తుతున్నాడని భద్రయ్య మండిపడ్డారు. ఎమ్మెల్యే సమక్షంలో, పెద్దమనుషుల ఇచ్చిన మాటలను కాలరాస్తూ ఇంతగా బరితెగించడం శంకర్ నాయక్ కబ్జాకు పరాకాష్ట అని అన్నారు. ఎమ్మెల్యే తన సామాజిక వర్గానికే చెందినవాడు కావడంతో తను ఏంచేసినా ఎవ్వరు ఏమీ చేయలేరనే దీమాతో ఇష్టా



రాజ్యంగా ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు.

**కేసులతో సరిపెడతారా? నిందితుడిని రిమాండ్‌కు తరలిస్తారా?**

రైతు భద్రయ్య సాగుచేసుకుంటున్న జమాయిల్ తోటను అమానుషంగా ధ్వంసం చేసిన నిందితుడిపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు చెబుతున్నా.. అది కేవలం కంటితుడుపు చర్య మాత్రమేనా అని ప్రజలు భావిస్తున్నారు. గతంలో ఈ కబ్జాకోరు ఆగడాలు భరించలేక సాగుదారుడు భద్రయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడినా అధికారులు కనికరించకపోవడం దారుణమైన విషయం. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, కలెక్టర్ కోర్టు తీర్పును అమలు చేసి,





ఎమ్మెల్యే సమక్షంలో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించిన శంకర్ నాయక్‌ను తక్షణమే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని బాధితుడు భద్రయ్య విజ్ఞప్తిచేశారు. లేనిపక్షంలో సామాన్య రైతులకు న్యాయం జరిగే వరకు రైతాంగం, ప్రజాసంఘాల అండతో కలెక్టరేట్ ముట్టడికి వెనకాడబోమని బాధితులు, రైతాంగం హెచ్చరిస్తున్నారు.

**అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిస్తాం : కారేపల్లి సీఐ**

పట్టాదారు భూమిలోని జమయిల్ మొక్కలు ధ్వంరంచేసిన శంకర్ నాయక్‌పై కేసు నమోదు చేశామని, అతడిని రిమాండ్‌కు తరలించి చట్టపరిధిలో చర్యలు ఉతీసుకుంటామని కారేపల్లి సీఐ వివరణ ఇచ్చారు.




## చట్టంలోని లొసుగులే అతడి బలం

తన అక్రమాలకు ఎవరు ఎదురు తిరిగినా వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం, తన సమాజిక వర్గాన్ని వాడుకొని ఎస్టీ కమిషన్‌కి ఫిర్యాదులు చేసి కోర్టుల చుట్టూ బాధితులు తిరిగేలా చేసి వారిని భయభ్రాంతులకు గురి చేయడం... చట్టం, న్యాయంలో కొన్ని లొసుగులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు పెట్టడం తనకు వెన్నతో పెట్టిన విద్య బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాక దాని కారణంగా కొన్ని పత్రికలను సైతం గుప్పిట్లో పెట్టుకొని తనకు ఎదురు తిరిగిన వారిని, బాధితులకు అండగా నిలిచిన వారిపై అసత్య ప్రచారాలు చేయిస్తూ డబ్బు బలంతో తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారని భాదితులు బోరున విలపించారు.

# సీక్రెట్ వ్యూహం...

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా భారతీయ నౌకలు మాత్రం హోర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణిస్తూ.. దేశానికి అవసరమైన ఇంధన సరఫరాను నిరంతరాయంగా అందిస్తున్నాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఈ మార్గంలో ప్రయాణించే పౌర నౌకలను టార్గెట్ చేస్తున్నప్పటికీ.. భారత్ తనదైన దౌత్య, వ్యూహాత్మక పంథాతో నౌకలను నడిపిస్తోంది.

శుక్రవారం నిర్వహించిన అంతర్ మంత్రిత్వ శాఖల అత్యున్నత స్థాయి సమావేశంలో కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ఆపరేషన్లకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. భద్రతా కారణాల దృష్ట్యా క్షేత్రస్థాయి వ్యూహాలను పూర్తిగా వెల్లడించన ప్పటికీ.. విదేశాంగ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో ఇరాన్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయమై ఓడరేవుల మంత్రిత్వ శాఖ షిప్పింగ్ డైరెక్టర్ ఓపేష్ కుమార్ శర్మ మాట్లాడుతూ.. "ఇరాన్‌తో మేము ఎలా సమన్వయం చేసుకుంటు న్నాము. నౌకల ప్రయాణ ప్రాధాన్యతలను ఎలా నిర్ణయిస్తున్నామనే పూర్తి కార్యాచరణ వివరాలను స్పష్టమైన భద్రతా కారణాల వల్ల నేను బయట పెట్టలేను. కానీ విదేశాంగ శాఖ ద్వారా మేము అత్యున్నత స్థాయిలో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నాము" అని స్పష్టం చేశారు.

దేశ అవసరాలకు తగ్గట్టుగా పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ (ఎమ్ఓపీఎన్‌జీ), రసాయనాలు ఎరువుల మంత్రిత్వ శాఖలతో కలిసి సంయుక్తంగా నౌకల ప్రాధాన్యతలను ముందే సిద్ధం చేసుకుని.. ఆ మేరకు నౌకలను సురక్షితంగా బయటకు తీసుకువస్తున్నట్లు ఆయన వివరించారు. ఇదిలా ఉండగా.. అత్యంత ఉద్రిక్తతలతో కూడిన హోర్ముజ్ జలసంధి ప్రాంతంలో ఇప్పటికీ 13 భారతీయ జెండాలు కల్గిన నౌకలు ఉన్నాయి. వీటిలో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, ఐదు ముడి చమురు ట్యాంకర్లు, ఒక కెమికల్/ప్రొడక్ట్ ట్యాంకర్, మూడు కంటైనర్ షిప్‌లు, రెండు బల్క్ క్యారియర్లు, ఒక డ్రెడ్జర్ ఉన్నాయి. అంతర్జాతీయ షిప్పింగ్ ఆపరేటర్లు చాలామంది ఈ మార్గంలో ప్రయాణించడానికే భయపడుతున్న తరుణంలో.. భారత్ మాత్రం శివాలిక్, నందాదేవి, జగ్ లాడ్కి, పైన్ గ్యాస్, జగ్ వసంత్, బిడబ్ల్యూ టైర్, బిడబ్ల్యూ ఎల్మ్, గ్రీన్ సాన్వి వంటి పలు నౌకలను విజయవంతంగా నడిపించి తన సముద్ర వ్యాపార సత్తాను చాటుకుంది.

**షిప్ ట్రాకింగ్ డేటాపై ఆందోళనలు..**

పబ్లిక్‌గా అందుబాటులో ఉండే కమర్షియల్ షిప్-ట్రాకింగ్ అప్లికేషన్ల వల్ల నౌకల భద్రతకు ఏమైనా ముప్పు ఉందా? అనే ప్రశ్నకు డైరెక్టర్ శర్మ స్పందిస్తూ.. ఇవన్నీ డబ్బులు చెల్లించి ఎవరైనా వాడుకోగలిగే పబ్లిక్ డొమైన్ అప్లికేషన్లని తెలిపారు. సమాచారాన్ని ఎవరు ఏ ఉద్దేశంతో వాడుకుంటారనేది వారి ఆలోచనపై ఆధారపడి ఉంటుందని, అయితే ప్రస్తుతం ఈ డేటా నౌకలను ట్రాక్ చేయడానికి తమకు, మీడియాకు కూడా సహాయపడుతోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నౌకల రాకపోకలు మందగించినా.. భారత్ మాత్రం తన ఇంధన భద్రత కోసం ముందస్తు వ్యూహాలతో ముందడుగు వేస్తోంది.




# కత్తి నీడన జననం

(మొదటి పేజీ తరువాయి)

మధ్య కూడా భారీ తేడా కనిపిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో 40.5 శాతం ప్రసవాలు సిజేరియన్ల ద్వారా జరుగుతుండగా.. గ్రామీణ ప్రాంతాల్లో ఈ రేటు 22.8 శాతంగా ఉంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం.. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులను బట్టి చూస్తే ఏ దేశంలోనైనా సిజేరియన్ల రేటు 10 నుంచి 15 శాతం లోపు మాత్రమే ఉండాలి. కానీ భారతదేశ సగటు ఈ పరిమితికి రెండింతలు ఉండగా.. ప్రైవేట్ రంగంలో మాత్రం ఇది కొన్ని రెట్లు ఎక్కువగా ఉంది. అయితే దేశంలో ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాల సంఖ్య 90.6 శాతానికి పెరగడం, నైపుణ్యం కలిగిన వైద్య సిబ్బంది పర్యవేక్షణలో జరిగే ప్రసవాలు 91.3 శాతానికి చేరడం శుభపరిణామం అయినప్పటికీ.. ఆసుపత్రులకు వచ్చే గర్భిణీలకు సాధారణ ప్రసవాల కంటే సర్జరీలే ఎక్కువగా కావడం చర్చనీయాంశంగా మారింది. అనవసరం చేసే సిజేరియన్ల వల్ల తల్లులకు సర్జరీ సంబంధిత నష్టాలు, కోలుకునే సమయం ఎక్కువ కావడం, భారీగా ఖర్చులు అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలోని ఈ భారీ తేడాకు కేవలం వైద్యపరమైన కారణాలే కాకుండా ఇతర ఆర్థిక, వ్యాపార కోణాలు కూడా ఉండవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఈ నివేదికతో ప్రైవేట్ ఆసుపత్రులలో జరిగే సి-సెక్షన్లపై ఆడిటింగ్ నిర్వహించాలనే డిమాండ్ మళ్లీ తెరపైకి రానుంది.

మరోవైపు, దేశంలోనే దక్షిణ భారతదేశ రాష్ట్రాలు సిజేరియన్ డెలివరీలలో మొదటి స్థానాల్లో దూసుకుపోతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ దేశంలోనే 'సి-సెక్షన్ రాజధాని'గా తన స్థానాన్ని నిలబెట్టుకుంది. తెలంగాణలో అత్యధికంగా 62.2 శాతం సిజేరియన్ రేటు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్ 52.2 శాతంతో రెండో స్థానంలో ఉంది. తమిళనాడులో 46.9 శాతం నమోదు కాగా, కర్ణాటకలో అత్యంత వేగంగా పెరుగుతూ 45.7 శాతానికి చేరింది. కేరళలో ఈ రేటు 41.3 శాతంగా నమోదైంది.



# చిన్నకోడెపాక గజగజ


(మొదటి పేజీ తరువాయి)

ఓ యువకుడి చేతిని, కాళ్ళను కండలు ఊడేలా కోరికేసిందట... దీంతో దెబ్బకు మత్తు దిగిపోయి సుస్సు పోసుకున్న ఆ యువకులు తమను దెయ్యం వెంటాడిందని భావించి ప్రాణభయంతో పరు గులు పెట్టారట.. బతుకు జీవుడా అనుకుంటూ అక్కడి నుంచి పరారయ్యారట... ఆ ప్రాంతం నుంచి ఎలా బయట పడ్డారో వారికే తెలియకుండా గ్రామంలోకి వచ్చే వరకు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పారిపోయి వచ్చేశారట.. తీవ్ర గాయాలపాలైన యువకుడ్ని ప్రయివేటు ఆసుపత్రికి చేర్చరట. మిగిలిన ఇద్దరూ ప్రయత్నించగా వారి గాయాలు చూసి భయపడిన ప్రయివేటు వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సూచించారట ... ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే పోలీసులు వస్తారన్న భయంతో యువకులు అక్కడినుంచి వెళ్ళిపో యారట... ఇదీ గత రెండు రోజులుగా చిన్న కోడెపాక గ్రామ చుట్టూ గ్రామా ల్లోని విద్యార్థుల్లో హల్ చేస్తున్న దెయ్యం కహానీ... విద్యార్థుల సర్కిల్లో తెగ ప్రచారాలు నడుస్తున్నాయి... నిజంగా దెయ్యం ఉందంటారా... ఈ కథనం, ఫోటోలు చూసిన తరువాత అనుభవ జ్ఞులైన పాఠకులే చెప్పాలి. కంప్యూటర్ యుగంలో దయ్యాలతో కాపురం చేసే కలియుగంలో మానవుడు రాకెట్ ద్వారా కాండంతరాలు దాటి చంద్రగ్రహం లో తిరుగుతూన్న రోజుల్లో కూడ దయ్యాలు ఉన్నాయంటూ ప్రచార మధ్యమాల్లో ఫెక్ ఫొటోలు పెడుతూ ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తున్నారని మరికొందరు గ్రామస్తులు









మండిపడుతున్నారు. విద్య వంతులు, మేధావులు, పోలీసులు మూఢ నమ్మకాలను నమ్మొద్దు అంటూ ప్రచారం చేస్తున్నా కొందరు పోకిరిలు ఫేక్ ఫొటోలతో బయపెడుతున్నారని పలువురు మండిపడుతున్నారు. ప్రచార మధ్యమాల్లో ట్రోల్ అవుతున్న వస్తున్న ఫొటోలు వదంతులు నమ్మవద్దు.. దయ్యం లేదు.. గీయ్యం లేదు. అంత ట్రాష్ అంటూ విద్యావంతులంటున్నారు.

# అలైన్‌మెంట్ మార్పు...

(మొదటి పేజీ తరువాయి)

నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించాల్సి ఉంది. అయితే, ఈ పాత రూట్ ప్రకారం తెలంగాణలోనే ఈ ప్రాజెక్టు దూరం సుమారు 236 కిలోమీటర్లుగా తేలింది. ఇంత భారీ దూరానికి గానూ దాదాపు 790 హెక్టార్ల భూమిని సేకరించాల్సి ఉంటుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. కానీ, మారిన కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం ప్రాజెక్టు దూరం ఊహించని విధంగా భారీగా తగ్గింది. కొత్త రూట్ వల్ల తెలంగాణ పరిధిలో ఈ దూరం కేవలం 123 కిలోమీటర్లకు పరిమితం కానుంది. ఈ మేరకు ప్రాజెక్టు దూరం దాదాపు సగానికి సగం తగ్గిపోనుండటం విశేషం. ఇదే విషయాన్ని నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించింది.

కొత్త ఎలైన్‌మెంట్ ప్రకారం.. శంషాబాద్‌లో ప్రారంభమయ్యే ఈ హైస్పీడ్ రైలు ప్రాజెక్టు తెలంగాణ పరిధిలో భారత్ సిటీ, డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి మీదుగా ముందుకు సాగనుంది. ఈ కొత్త మార్గంలో బుల్లెట్ రైళ్లు ఆగేందుకు వీలుగా రాష్ట్రంలో మొత్తం నాలుగు స్టేషన్లను నేషనల్ హైస్పీడ్ రైల్ కారిడార్ సంస్థ ప్రతిపాదించింది. ఇందులో భారత్ సిటీ మినహా మిగిలిన మూడు స్టేషన్లయిన డ్రైపోర్ట్, హాలియా, వాడపల్లి ప్రాంతాలు నల్గొండ జిల్లా పరిధిలోకి రావడం గమనార్హం. వాస్తవానికి భారత్ సిటీ, వాడపల్లి మార్గంలోనే చెన్నై హైస్పీడ్ కారిడార్ ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొంతకాలం క్రితమే కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వ కోరికకు అనుగుణంగానే ఈ కొత్త ఎలైన్‌మెంట్‌ను సిద్ధం చేసి సర్వే నిర్వహిస్తున్నారు.

ఈ ప్రాజెక్టులో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. డ్రైపోర్ట్ వద్ద ప్రత్యేకంగా హైస్పీడ్ రైలు స్టేషన్‌ను ప్రతిపాదించడం. తెలంగాణ రాష్ట్రానికి సముద్ర తీరప్రాంతం లేకపోవడం పెద్ద మైనస్. ఈ లోటును భర్తీ చేస్తూ అంతర్జాతీయ ఎగుమతులు, దిగుమతుల సరకు రవాణాను వేగవంతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో డ్రైపోర్ట్‌ను ఏర్పాటు చేయాలని ప్రణాళికలు రచిస్తోంది. సముద్ర తీరంలోని ప్రధాన పోర్టుల నుంచి వచ్చే ఎగుమతులు, దిగుమతుల సరుకులను నిల్వ చేయడం, కస్టమ్స్ క్లియరెన్స్ ఇవ్వడం, లోడింగ్ వంటి కీలక ప్రక్రియలన్నీ ఈ డ్రైపోర్ట్ వేదికగా జరుగుతాయి. ఈ వ్యూహాత్మక ప్రాంతంలో బుల్లెట్ రైలు స్టేషన్ రావడం వల్ల భవిష్యత్తులో తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు, పోర్టులకు సరకు రవాణా అత్యంత వేగంగా, సులువుగా మారుతుంది. పారిశ్రామిక వృద్ధికి, పెట్టుబడులకు ఈ మార్పు ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.



# ధాన్యం కొనుగోళ్ల పై బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఖండించిన మండల కాంగ్రెస్ నాయకులు



**ఏటూరు నాగారం :** మాజీ సీఎం కెసిఆర్ వరి వేస్తే ఉరి అన్నటువంటి మాటలు బిఆర్ఎస్ నాయకులు జ్ఞాపకం తెచ్చుకోవాలని అన్నారు. రైతుల పేరుతో రాజకీయాలు చేయొద్దు. అబద్దాల ప్రచారంతో బిఆర్ఎస్ కు రాజకీయాల లబ్ధి సాధ్యం కాదు. రైతు వ్యతిరేక దుష్ప్రచారాలకు ప్రజలే బుద్ధి చెబుతారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి జాప్యం లేదు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం, బిఆర్ఎస్ దుష్ప్రచారాన్ని తిప్పికొడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఆధ్వర్యంలో. శనివారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని పలు ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఆలస్యం లేకుండా [illegible] కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని ప్రభుత్వం సక్రమంగా కొనుగోలు చేస్తుండగా, రాజకీయ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తూ రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. వాస్తవ పరిస్థితులను పక్కనపెట్టి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, ప్రజల్లో అయోమయం సృష్టించడమే వారి లక్ష్యమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తోందని వారు పేర్కొన్నారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలను నమ్మకుండా రైతులు, ప్రజలు వాస్తవాలను గుర్తించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తోందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా సెక్రెటరీ ఎండి ఖలీల్ ఖాన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూర్ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,జిల్లా నాయకులు తాజుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉవార్డ్ మెంబర్ వావిలాల నర్సింహారావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, సర్పంచ్ గద్దల నవీన్, మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ రెడ్డి,టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కి , మండల యోత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సిరాజ్ ,వార్డు మెంబర్లు ఉమ్మగాని రమేష్, నగవత్ కిరణ్, చామర్తి కిషోర్, కే రంజిత్,మండల నాయకులు గంపల శివ, గోపాల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్గితో అంత బుగ్గి! - వ్యర్థాలకు నిప్పంటిస్తున్న రైతులు

## సూక్ష్మజీవులు నశించి దెబ్బతింటున్న భూసారం.

**రేగొండ మే 30 పీపుల్స్ డైరీ..**వానకాలం సమీపిస్తుండడంతో రైతులు తమ భూముల్లోని పంట వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు. దీంతో మంటలు వేగంగా సమీప పొలాల్లోకి వ్యాపించి వ్యవసాయ సామగ్రి, పంటలు నష్టపోతున్నారు. మంటలు, పొగతో చోటుచేసుకుంటున్న ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.జయశంకర్ జిల్లాలో యాసంగిలో రైతులు వరి, మక్కజొన్నను అత్యధికంగా సాగుచేశారు. పండించిన పంటను విక్రయించిన రైతులు మళ్లీ వానకాలం పంట వేసేందుకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా పొలాల్లో ఉన్న వరి కొయ్యలు, మక్కజొన్న చొప్ప వంటి వ్యర్థాలకు నిప్పంటిస్తున్నారు. గత రెండు నెలల వ్యవధిలో ఇలా నిప్పు పెట్టడం వల్ల జిల్లాలోని పలు చోట్ల ప్రమాదాలు చోటు చేసుకొన్నాయి. సమీప పొలాల్లో ఉన్న వరి, మక్కజొన్నతో పాటు జామాయిల్, పామాయిల్, మామిడి తదితర పంటలు వందల ఎకరాల్లో దగ్ధమయ్యాయి. విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు, పైపులు, ట్రాన్స్‌ఫార్మర్లు వంటివి కాలి బూడిదై తీవ్ర నష్టం వాటిల్లింది. ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలో మంటల్లో చిక్కుకొని ఓ రైతు మృతి చెందగా, పొగతో ఊపిరాడక అతడి భార్య సైతం మరణించింది. అలాగే తిరుమల గిరి గ్రామంలో ఫామెయిల్ తోట కాలిపోయింది మండలంలో పొగ కారణంగా చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో అనేక ప్రమాధాలు జరుగుతున్నాయి . అయితే యంత్రాలతో వరిని మధ్య వరకే కోస్తుండడంతో మిగిలిన కొయ్యలకు రైతులు నిప్పంటిస్తున్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే అక్కడే ఉన్న రైతులకు తోడు విషయం



తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎండ తీవ్రత అధికంగా ఉండడం, బలమైన గాలులు వీస్తుండడంతో మంటలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఫైరింజన్ అక్కడకు వచ్చే లోగానే భారీ స్థాయిలో నష్టం జరుగుతున్నది.

## భూసారానికి ముప్పు..

కొంతమంది రైతులు అవగాహన లేక వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారని, ఈ పొరపాటు వల్ల మట్టిలోని తేమ మొత్తం ఆవిరవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. భూమికి అవసరమైన సేంద్రియ కర్బనము, నత్రజని, భాస్వరం, పొటాషియం వంటి ముఖ్యమైన పోషకాలు మంటల్లో కాలిపోతాయని, మంటల వేడికి పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు, వానపాములు మరణిస్తాయని అంటున్నారు. పర్యావరణానికి మేలు చేసే పాములు, ముంగిసలు, ఉడుములు వంటి జీవరాశులు సైతం కాలి బూడిదవుతాయని, దీంతో నేల గట్టిపడి తదుపరి పంట వేయడానికి భూమిని దున్నడం కష్టమవుతుందని చెబుతున్నారు. పొగ, బూడిదతో వాయు కాలుష్యం పెరుగు తుందని, చిన్న పిల్లలు, వృద్ధులకు ఊపిరితిత్తులు, అస్తమా వంటి అనారోగ్య సమస్యలు సంభవిస్తా యంటున్నారు.అందువల్ల రైతులు వరి, మక కొయ్యలను కాల్చకుండా యంత్రాలతో చిన్నచిన్న ముకలుగా చేసి, నీరు పెట్టి ట్రాక్టర్ రోటవేటర్ లేదా కేజీవీల్స్‌తో కలియదున్నాలని సూచిస్తున్నారు. దీనికి ఎకరాకు 50 కేజీల సింగిల్ సూపర్ ఫాస్పేట్ లేదా వేస్ట్ డీకంపోజర్‌ను వాడితే రెండు, మూడు వారాల్లో కొయ్యలు కుళ్లిపోయి ఎకరానికి దాదాపు టన్ను వరకు అత్యంత విలువైన సేంద్రియ ఎరువు తయారవుతుందని, దీనివల్ల తదుపరి పంట దిగుబడి 5 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు..

## జామ మామిడి తోట కాలిపోయింది..

సమీప పొలంలోని రైతు మకజొన్న వ్యర్థాలకు నిప్పంటించడంతో నాకున్న జామాయిల్ తోటకు మంటలు వ్యాపించి రూ. 3 లక్షల నష్టం వాటిల్లింది. రెండున్నరేండ్లుగా ఐదెకరాల్లో జామాయిల్ తోటను సాగు చేస్తున్నా. పంట చేతికొచ్చే సమయంలో కాలిపోవడం బాధగా ఉంది. ఇలా పంటలు, వ్యవసాయ సామగ్రి కాలిపోయి చాలా మంది రైతులు నష్టపోయారు. అవగాహన లోపంతోనే కొందరు రైతులు వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు.

## వ్యర్థాలను కాల్చితే అనర్థమే ...

పంట వ్యర్థాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతిని చౌడు భూములుగా మారతాయి. పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు నశించి దిగుబడి క్రమంగా తగ్గిపోతుంది. వరి, మక్కజొన్న సాగు అనతరం మిగిలిన వ్యర్థాలను కలియదున్ని సేంద్రియ ఎరువును తయారు చేసుకోవాలి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యర్థాలను కాల్చితే రూ. 5 నుంచి రూ. 25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. కాల్చడం వలల జరిగే అనర్థాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

# కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి-జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

## వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**భూపాలపల్లి మే 30పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్యనిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని



తెలిపారు.పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆనందకరమైన జీవితం గడపాలని సూచించారు.

## సన్మానితులైన అధికారులు :

సంధి ప్రతాపరెడ్డి ఏఎస్ఐ, డీసీఆర్బీ, భూపాలపల్లి డీపీఓ మదన నాగయ్య ఏఎస్ఐ, రేగొండ పోలీస్ స్టేషన్ చింత సుధీర్ ఏఎస్ఐ, కాటారం పోలీస్ స్టేషన్ మాచర్ల వైకుంఠం ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, హెడ్‌క్వార్టర్స్, భూపాలపల్లి ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి వారి విశిష్ట సేవలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్ కుమార్,రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సన్మాన కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి గౌరవం లభించడమే కాకుండా, ప్రస్తుత పోలీస్ సిబ్బందికి కూడా ఇది ప్రేరణగా నిలుస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం

## ఆపదలో అండగా ప్రజా ప్రభుత్వం



**ఏటూరు నాగారం మే 30 (పీపుల్స్ డైరీ) :** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ శనివారం పంపిణీ చేశారు. పార్టీ నాయకులు. మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్నల ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండలంలో 12 మంది లబ్ధిదారులకు 3,80,000/- మూడు లక్షల ఏనబై వేల రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ బృందం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల నాయకులు చిటమట రఘు, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా సెక్రెటరీ ఎండి ఖలీల్ ఖాన్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ చెన్నూర్ బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఆర్టిఏ మెంబెర్ వసంత శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,జిల్లా నాయకులు తాజుద్దీన్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉవార్డ్ మెంబర్ వావిలాల నర్సింహారావు, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షత్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, సర్పంచ్ గద్దల నవీన్, మండల యూత్ అధ్యక్షులు గంట కృష్ణ ఠాగూర్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారు లక్కి , మండల యోత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సర్వ సాయి,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సిరాజ్ ,వార్డు మెంబర్లు ఉమ్మగాని రమేష్, నగవత్ కిరణ్, చామర్తి కిషోర్, కే రంజిత్,మండల నాయకులు గంపల శివ, గోపాల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయంలో చోరీ..


## హుండీ పగులగొట్టి నగదు అపహరణ



**జమ్మికుంట , మే 30పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో చోరీ ఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలియని దుండగులు ఆలయ హుండీని పగులగొట్టి అందులోని నగదుతో పాటు భక్తులు సమర్పించిన కానుకలను ఎత్తుకెళ్లారు.ఉదయం ఆలయానికి వచ్చిన గ్రామస్తులు హుండీ పగిలి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆధారాలు సేకరించి ఘటనపై విచారణ చేపట్టారు.ఈ ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది. ఆలయాల్లో భద్రతా చర్యలు మరింత పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే కు సన్మానం...

## ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు



**ఇల్లంతకుంట. మే 30 పీపుల్స్ డైరీ :** ఈరోజు సంఘటన్ సృజన్ అభియాన్( ఎస్ ఐ ఆర్ )కార్యక్రమంలో భాగంగా హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఏ కరీంనగర్ పార్లమెంట్ పిసిసి సమన్వయకర్త కూన శ్రీశైలం గౌడ్ ని దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతలతో ఎస్ ఐ ఆర్ కార్యక్రమం మీద గ్రామ గ్రామాన అవగాహన కల్పిస్తామని పోలింగ్ బూత్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ రామారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సార్ మీద వాడవాడనా ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కుమార్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత, ధర్మకర్త గొడిశాల పరమేష్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**వీణవంక మే30( పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు 57 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసారు.ఈ సందర్భంగా రఘుపాల్ రెడ్డి, మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ లో డీసీసీ అధ్యక్షులు గా తన ప్రస్థానం ప్రారంభం చేసి 5 సార్లు ఎమ్మెల్యే గా రెండు పర్యాయలు మంత్రి గా పని చేస్తూ తెలంగాణ రాష్ట్రలో ఐటీ పెట్టుబడులు తెస్తూ రాష్ట్ర అభివృద్ధి లో ప్రత్యేక స్థానం కల్పించుకున్నటు వంటి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్,నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి,సర్పంచ్ జడల శ్రీకాంత్,ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్,జిల్లా కార్యదర్శిలు వావినీల సత్యనారాయణ, కంకణాల జగదీశ్వర్ రెడ్డి,మాజి సర్పంచ్ లు చిన్నాల ఐలయ్య మ్యాక వీరయ్య డైరెక్టర్ మాదాసు సునీల్,నాయకులు జున్నుతుల మధుకర్ రెడ్డి, ఒడ్డపల్లి కొమురయ్య, అలె మధుసూదన్,గుంటి రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు ఒరేం శ్రీనివాస్, ఎల్కపల్లి లక్ష్మణ్, మడ్డి అనిల్, గోటే రాజయ్య, అప్పని శ్రీనివాస్, రమేష్, మోటం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



**హుజురాబాద్ టౌన్ మే 30 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గారి ఆదేశాల మేరకు హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ప్రజాసేవలో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయన రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మహిళా మండల అధ్యక్షురాలు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ సహకార సంఘం ఉద్యోగులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం



**భీమదేవరపల్లి మే 30:(పీపుల్స్ డైరీ ) :** ముల్కనూర్ సహకార సంఘ కార్యాలయం ఆవరణలో శనివారం సంఘ ఉద్యోగుల కోసం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. హనుమకొండకు చెందిన ప్రముఖ శరత్ మ్యాక్స్ విజన్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ క్యాంప్‌లో శరత్ మ్యాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డా. మౌనిక పాల్గొని,సంఘానికి చెందిన 103 మంది ఉద్యోగులకు అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. కంప్యూటర్లు,డిజిటల్ స్క్రీన్ల ముందు ఎక్కువ సమయం గడిపే ఉద్యోగులు కంటి చూపు విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో,సంరక్షణ పద్ధతులను ఆమె ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూర్ సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సంఘ జనరల్ మేనేజర్ యం.రాం రెడ్డి,సంఘ కార్యవర్గ సభ్యులు,శరత్ మ్యాక్స్ విజన్ కంటి హాస్పిటల్ సిబ్బంది,సంఘ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని జయప్రదం చేశారు

## మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న డబ్బులు విడుదల

**భూపాలపల్లి మే 30 పీపుల్స్ డైరీ..**జయశంకర్ భూపాలపల్లి జిల్లా రైతుల నుండి కొనుగోలు చేసిన మొక్కజొన్న (మైజ్) పంటకు సంబంధించి 460 మంది రైతులకు రూ. 5.42 కోట్ల చెల్లింపులను మార్క్‌ఫెడ్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు విక్రయించిన మొక్కజొన్నకు సంబంధించిన చెల్లింపులు రైతుల ఖాతాలకు జమ చేయబడుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు సకాలంలో గిట్టుబాటు ధరతో పాటు చెల్లింపులు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. చెల్లింపులు లేదా కొనుగోలు ప్రక్రియకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే రైతులు సంబంధిత కొనుగోలు కేంద్రాల అధికారులను సంప్రదించాలని సూచించారు.రైతుల సంక్షేమం మరియు వారి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## మృతుల కుటుంబలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర..



**రేగొండ మే 30 పీపుల్స్ డైరీ :** రేగొండ మండలంలో ఆయా కారణాల వల్ల మృతి చెందిన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి శనివారం పరామర్శించరు. రూపిరెడ్డి పల్లి గ్రామ వాస్తవ్యులు, మంచిపెల్లి ఆనందం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు..అలాగే గ్రామానికి చెందిన కనుకుంట్ల గోపి, మరియు వారి తండ్రి మృతి మృతి చెందగా గోపి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు..అలాగే తిరుమల గిరి గ్రామ వాస్తవ్యులు మల్యాల సదయ్య తండ్రి కీ.శే. మల్యాల అంకుష్ మరణించగా వారి ఇంటికి వెళ్ళి వారి చిత్ర పట్టం వద్ద నివాళులర్పించి, సదయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అదే గ్రామానికి చెందిన కీ.శే పరికిరాల కొమురయ్య, కుటుంబ సభ్యులను పరామర్శించారు.వారి వెంట రూపిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ ముడుతన పల్లి కుమార స్వామి, పల్నాటి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, దామోదర్,పంచాగిరి ఆగయ్య,రవీందర్ రెడ్డి, రజిని కాంత్,మండల మరియు ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన సర్పంచ్ గడ్డం సుజాత



**భీమదేవరపల్లి మే 30 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ గడ్డం సుజాత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించి,వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం సుజాత మాట్లాడుతూ....ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయిందని,కూలీల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉదయాన్నే పనులకు హాజరు కావాలని సూచించారు. ఎండ దెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,పని ప్రదేశంలో అవసరమైన నీడ,తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. కూలీలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ కూలీలు పాల్గొన్నారు

# ఏటూరునాగారంలో రెవిన్యూ డివిజన్ మరియు మార్కెట్ లేక ఇబ్బందులు

### జాడి రామరాజు నేత



**ఏటూరు నాగారం మే 30 (పీపుల్స్ డైరీ) :** రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం నాటి ఎమ్మెల్యే నేటి మంత్రి బి ఆర్ ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ బాబే కారణమని లక్ష్మణ్ బాబు అన్నారు. శనివారం రోజున మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ ప్రకటన లో బి ఆర్ ఎస్, కాంగ్రెస్ నాయకులకు ప్రచార అర్బటాం తప్పా ఈ ప్రాంతం ప్రజలకు ఒరిగేది ఏమిలేదని అన్నారు అదేవిదంగా ఏటూరునాగారం, మంగపేట తాడ్వాయి, కన్నాయిగూడెం మండలం లోని రైతులు పండించిన ధాన్యం కొనుగోలు జరుగకుండా అడ్డుకుంటూనే రైతుల కోసం ప్రాణ త్యాగాలు చేసినట్టు బి ఆర్ ఎస్ మాజీ జిల్లాఅధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రచారం చేసుకోవడం సిగ్గు చెటని అన్నారు. అదేవిదంగా ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంత ప్రజలు చెప్పుకోవడానికి ప్రభుత్వఅధికారులు ప్రభుత్వం కార్యాలయం అందుబాటులో లేక పోవడం ఒక్క కారణం అవుతే, ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ మరియు మార్కెట్ లేక పోవడం కూడా ప్రధాన కారణం. కానీ ఈ ప్రాంతం ప్రజలకీ రైతులకు ప్రభుత్వం అధికారులను అందుబాటులో లేకుండా ఉండడానికి ప్రధాన కారణం మంత్రి సీతక్క, బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు లే ప్రధాన కారణం అన్నారు. అదేవిదంగా నాటి ఎమ్మెల్యే నేటి వరకు అడ్వర్టైజింగ్ కొరకు దూసుకెళ్ళింది తప్పా ఈ ప్రాంతం రైతుల గురించి కానీ ఈ ప్రాంతం అభివృద్ధి పై కనీస అహగాహన లేని నాయకులు ఉన్నంత కాలం ప్రజలు రైతులు ప్రతి ఒక్కరు కొన్ని రోజులు బాధపడక తప్పదని అన్నారు. అదేవిదంగా నాడు అధికారం కోసం కాంగ్రెస్ నాయకురాలు దూసుకెళ్తే నాడు అధికారం ను అడ్డుపెట్టుకొని ఏటూరునాగారం గ్రామపంచాయతీ పరిధిలో ఇసుక దోపిడీ చెయ్యడానికి కంకణం కట్టుకొని దూసుకెళ్లిన నాయకుడు నేడు అదే దోపిడీ డబ్బులతో జల్సాలు చెయ్యడమే ప్రజలకు సేవ చెయ్యడం అనే భ్రమలో ఉన్నాడని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంత రైతులకు అందుబాటులో ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ తో మార్కెట్ ఏర్పాటు చెయ్యడాని మంత్రి ప్రయత్నం చెయ్యాలని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రాంతం ప్రజలు అర్థం చేసుకోండి. అడ్వాటేజింగ్ దూసుకెళ్లే కాంగ్రెస్ నాయకురాలు ను మరియు 100 కోట్ల రూపాయలు దోపిడీ చేసిన వ్యక్తి లక్ష రూపాయలు ఖర్చు పెట్టి ఇదే ప్రజా సేవ అంటే ఎలా అన్నారు. అదేవిదంగా ఏటూరునాగారం ప్రాంతం అభివృద్ధి కావాలనే దృక్పథం బి ఆర్ ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులుకు ఉంటే రెవిన్యూ డివిజన్ ఆమోదం గురించి ఏ రోజైన మాట్లాడిన చరిత్ర ఉన్నదా అన్నారు. ఈ ప్రాంతం లో ఉన్నా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ నాయకులు ప్రజాల సమస్యలు పక్కకు నెట్టి ప్రచారం చేస్తూ ప్రజలను ప్రజా సంఘాల నాయకులను ఆదివాసీ దళిత బహుజన వర్గాల సంఘాలనాయకులను నమ్మిస్తూ మోసం చేస్తున్నారని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో క్షేత్రస్థాయి వాస్తవాలను తెలుసుకోవాలి

### పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్




**ఏటూరు నాగారం మే 30 (పీపుల్స్ డైరీ) ::** రైతు భరోసా, కౌలు రైతుల సాయంపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. సన్నవడ్ల బోనస్ పరిమితుల వల్ల సగటు రైతు నష్టపోతున్న మాట వాస్తవం కాదా. కొనుగోలు కేంద్రాల్లో మిల్లింగ్ కటింగ్స్ వల్ల రైతులు ఆవేదన చెందుతున్నారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు తనిఖీల నేపథ్యంలోనే యంత్రాంగంలో కదలిక వచ్చింది. రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరించాలని డిమాండ్. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ నాయకులు చేసిన వ్యాఖ్యలపై పిఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్ స్పందించారు. అధికార పక్షం చెప్తున్న మాటలకు, క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉందని ఆయన పేర్కొన్నారు. నిన్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ప్రెస్ మీట్ ద్వారా కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేశారు. వడ్లు ఒకటి రెండు రోజుల్లో తరలించకపోతే ధర్నా చేస్తానని ప్రకటించిన తర్వాతే, క్షేత్రస్థాయిలో యంత్రాంగం కదలిక లోనికి వచ్చిందని, దీన్ని కాంగ్రెస్ నాయకులు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిగా నెరవేర్చలేకపోయిందని గుర్తుచేశారు. ఎకరాకు ₹15,000 ఇస్తామన్న రైతు భరోసా పెట్టుబడి సాయం ఇప్పటికీ అందలేదు. కౌలు రైతులకు అందిస్తామన్న ఆర్థిక సాయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. అన్ని రకాల వడ్లకు ₹500 బోనస్ ఇస్తామని చెప్పి, కేవలం ఒక్క పంటకే అది కూడా సన్న వడ్లకే ఇస్తున్నారు. ఇప్పుడు కేవలం కొన్ని రకాల పంటలకే పరిమితం చేయడం వల్ల సామాన్య రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగడం లేదు. ఈ నిబంధనల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిల్లర్ల కటింగ్స్‌పై బహిరంగ చర్చకు సిద్ధం. ధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఆలస్యం లేకుండా సాగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు చెప్పడం వాస్తవం కాదన్నారు. ఐకేపీ కేంద్రాల వద్ద రైతులు రోజుల తరబడి నిద్రలు కాస్తూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు కేంద్రాల్లో ధాన్యం సజావుగా కొనుగోలు అవుతోందని భావిస్తే. కాంగ్రెస్ నాయకులను నేను స్వయంగా ఆహ్వానిస్తున్నాను. నేనే ప్రత్యేకంగా ఒక వాహనాన్ని ఏర్పాటు చేస్తాను. క్వింటాకు 5 నుండి 6 కిలోల వరకు ధాన్యం కటింగ్ అవుతూ నష్టపోతున్న రైతుల దగ్గరకు మనం కలిసి వెళ్దాం. అక్కడ రైతులు పడుతున్న ఇబ్బందులను నేరుగా చూసి మాట్లాడుకుందాం" అని అశోక్ గౌడ్ సవాల్ విసిరారు.

### రాజకీయాలు వద్దు.. రైతులకు న్యాయం చేయండి


బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షానే ఉంటుందని, రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తే దాన్ని దుష్ప్రచారంగా చిత్రీకరించడం తగదని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. ఇప్పటికైనా అపోహలు, రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, కొనుగోలు కేంద్రాల్లో తరుగు లేకుండా, ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని కూనూరు అశోక్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అమెరికాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న 'మీట్ & గ్రీట్' కార్యక్రమం విజయవంతం

- **టీటీజీఏ ( టి టి జి ఏ ) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం**
- **తెలంగాణ సమస్యలు, రాజ్యాధికార పోరాటంపై సుదీర్ఘ చర్చ**
- **హార్మొనీ డిస్ట్రిక్ట్ (అమెరికా):**



**జమ్మికుంట. మే 30 పీపుల్స్ డైరీ :**తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అమెరికా ( యు ఎస్ ఏ ) పర్యటనలో భాగంగా గురువారం రోజున హార్మొనీ డిస్ట్రిక్ట్‌లో తెలుగు తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ ( టి టి జి ఏ ) ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ & గ్రీట్' కార్యక్రమానికి ప్రవాస తెలంగాణ బిడ్డల నుండి విశేష స్పందన లభించింది. అమెరికాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన తెలంగాణ వాసులు మల్లన్న కి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖాముఖి (మీట్ & గ్రీట్) కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రవాస ప్రతినిధులతో సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలు, బీసీల రాజకీయ వెనుకబాటుతనం, అగ్రవర్ణాల దోపిడీ విధానాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా బీసీ రాజ్య స్థాపనే లక్ష్యంగా తాను 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'ని ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందో స్పష్టమైన కారణాలను వివరించారు. ఎన్నారైల ( ఎన్నారై ) సంక్షేమం కోసం ఒక బలమైన పాలసీ ఉండాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సందర్భంగా ఆయన వివరించారు. మల్లన్న ప్రసంగానికి, ఆయన ఆశయాలకు ప్రభావితులైన ఎన్నారైలు తాము చేస్తున్న రాజ్యాధికార పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తమ వంతుగా పలు విలువైన సలహాలు, సూచనలను మల్లన్న కి అందజేశారు. తొలిసారి అమెరికా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని టీటీజీఏ ( టిటిజిఏ) సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరిలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీటీ జి ఏ నిర్వాహకులకు, ప్రతినిధులకు మరియు తరలివచ్చిన తెలంగాణ వాసుల ందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి టి జి ఏ ముఖ్య నిర్వాహకులు, సభ్యులు మరియు తెలంగాణ వాసులు పాల్గొన్నాయి.



# జూలై 5 భువనగిరి లో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

- **తెలంగాణ రాజ్యాధికార పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు. పటేల్ వనజక్క ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం.**



**కరీంనగర్. మే 30 పీపుల్స్ డైరీ :** ఈరోజు నిర్వహించిన ఈ సమావేశానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గౌరవనీయులైన పటేల్ వనజక్క ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జులై 5న జరగబోయే మహాసభను లక్షలాది ప్రజల సమక్షంలో విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, మహిళా కమిటీల ఏర్పాటు కూడా వెంటనే పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు. రాబోయే ఎన్నికల్లో మైనారిటీ మహిళ ఎమ్మెల్యేలు ఉండేలా పార్టీ బలోపేతం కావాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. పార్టీ కోసం అవసరమైతే ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధమని వనజక్క భావోద్వేగపూర్వకంగా పేర్కొంటూ, మహిళా శక్తిని చాటే విధంగా భారీ సంఖ్యలో మహిళలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వనజక్క కరీంనగర్ జిల్లాకు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకుని మరెన్నో మహిళలు ముందుకు వచ్చి తెలంగాణ రాజ్యాధికార పార్టీని మహిళా శక్తికి ప్రతీకగా తీర్చిదిద్దాలని కోరారు. అలాగే కరీంనగర్ జిల్లా నుండి పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జీరగాని బిక్షపతి గౌడ్ , రాష్ట్ర లీగల్ కన్వీనర్ కర్రు పావని , శ్రీనిధి పాల్గొన్నారు. అలాగే కరీంనగర్ జిల్లా నుండి జిల్లా అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, వైస్ ప్రెసిడెంట్ ఇరగ దిండ్ల సురేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మంతెన శ్రీకాంత్, మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మహబూబ్ అలీ, జిల్లా మహిళ కార్యదర్శి మహమ్మద్ ఇస్రాత్, కరీంనగర్ టౌన్ ప్రధాన కార్యదర్శి ఎగుర్ల రమేష్, టౌన్ మహిళా అధ్యక్షురాలు జింక లావణ్య, కొత్తపెల్లి మండల అధ్యక్షుడు ఆర్సీ రాజు, ముఖ్య నాయకులు మంగ, కొత్తకొండ వేణు, రాచూరి అరుణాదేవి, కార్యకర్తలు గణేష్, మోహన్, మామిడి వేణు తదితరులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
ఆదివారం, 31 మే 2026
సంపుటి : 18, సంచిక : 86


# హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి

### విచారణకు ఆదేశాలు.. సీసీటీవీ ఫుటేజీల పరిశీలన



**హుజురాబాద్, మే 30 (పీపుల్స్ డైరీ):** :హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో శనివారం తెల్లవారుజామున నవజాత శిశువు మృతి చెందడం స్థానికంగా కలకలం రేపింది. రాత్రి వరకు ఆరోగ్యంగా ఉన్న పసికందు ఉదయం మృతిచెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆసుపత్రి వర్గాలు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. సైదాపూర్ మండలం రాయికల్లు గ్రామానికి చెందిన రమ అనే గర్భిణి ప్రసవం కోసం హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో చేరారు. శుక్రవారం రాత్రి వైద్యులు ఆమెకు శస్త్రచికిత్స నిర్వహించగా, మగ శిశువు జన్మించాడు. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని, ఎలాంటి సమస్యలు లేవని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అయితే శనివారం ఉదయం నిద్రలేచి చూసే సరికి శిశువులో ఎలాంటి కదలికలు లేకపోవడాన్ని గమనించిన తల్లిదండ్రులు వెంటనే వైద్య సిబ్బందికి సమాచారం అందించారు. శిశువును పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రాత్రి వరకు కళ్లముందే ఆరోగ్యంగా ఉన్న పసికందు ఉదయానికి ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. శిశువు మృతికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరా లేదు. ఈ ఘటనపై పూర్తి స్థాయి అంతర్గత విచారణకు ఆదేశించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. వార్డులోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, అసలు ఏం జరిగిందనే విషయంపై వైద్య సిబ్బంది వివిధ కోణాల్లో విచారణ చేపడుతున్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం కారణమా, లేక ఇతర ఆరోగ్య సంబంధిత కారణాల వల్ల ఈ ఘటన జరిగిందా అన్న అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాం శంగా మారగా, పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# బాల్య వివాహాలను అరికడదాం-ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పుష్పవతి



**ఏటూరు నాగారం మే 30 (పీపుల్స్ డైరీ) :** కన్నాయిగూడెం మండలంలోని సర్వాయి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రోజున బాల్య వివాహ రహిత గ్రామపంచాయతి ఎంపిక కార్యక్రమమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి కన్నాయిగూడెం ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పుష్పవతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పవతి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం యొక్క ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించారు. 18 సంవత్సరాల నిండకుండా అమ్మాయికి 21 సంవత్సరాల నిండకుండా అబ్బాయికి వివాహం చేస్తే దానిని బాల్య వివాహం అంటారని, ఇలా చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులకు 2 సం.లు జైలు శిక్ష, 1 లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని అంతేకాకుండా మన ఏజెన్సీ ఏరియాలో100% బాల్య వివాహాలు, నిర్మూలనకు మనమందరం కట్టుబడి ఉండాలి బాల్య వివాహాలను అరికట్టి - విద్యను కొనసాగించేలా మన బంగారు బొమ్మల భవిష్యత్తును సాగనిద్దాం అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ మే నెల 25 నుండి 30 వరకు మహిళా సంక్షేమ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా బాల్య వివాహ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బాల్య వివాహ రహిత గ్రామాలను ఎంపిక చేసే కార్యక్రమం జరుగుతుందని,ఆ ప్రక్రియలో భాగంగా మన ములుగు జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి బాల్యవివాహాలు నమోదు కాని గ్రామాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. నేడు సర్వాయి గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీగా" ఎంపిక చేసి గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీగా" కొనసాగి ంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ విసిపిసి సభ్యులకు బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీ నిర్మాణంలో వారి బాధ్యతలు విధుల గురించి అవగాహన కల్పించారు. అలాగే గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై వివిధ రకాల వేధింపుల నిర్మూలనతో గ్రామాన్ని బాలలకు స్నేహపూర్వకంగా మార్చడంలో విసిపిసి సభ్యుల బాధ్యతలపై అవగాహన కలిగించారు. అత్యవసర పరిస్థితుల్లో పిల్లలకు సహాయం అందించేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం సర్వాయి సర్పంచ్ కోరం నర్సయ్య మాట్లాడుతూ సర్వాయి గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దేందుకు విసిపి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సభ్యులు అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఎలాగైతే ఒక్క బాల్య వివాహం కూడా మా గ్రామ పంచాయతీ పరిధిలో నమోదు కాలేదో అదేవిధంగా రాబోయే రెండు సంవత్సరాల వరకు 100 శాతం బాల్య వివాహాలు జరగకుండా మేమంతా కృషి చేస్తామని, ఈ క్రమంలో తప్పకుండా శిశు సంక్షేమ శాఖ అధికారుల సహకారం తీసుకుంటామని తెలిపారు.

అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి దామోదర్ మాట్లాడుతూ సర్వాయి గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత" గ్రామ పంచాయతీగా ఎంపిక చేసినందుకు మహిళా అభివృద్ధి ఒ శిశు సంక్షేమ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో మా ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం రాబోయే రెండు సంవత్సరాల్లో 100% బాలవిహాలు జరగని గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం విసిపిసి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సభలో పాల్గొన్న వారందరి ఆమోదంతో తమ గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీగా ఎంపిక చేసినందుకు గాను, నిబంధనలకు లోబడి రాబోయే 2 సంవత్సరాల పాటు గ్రామంలో ఎక్కడ బాల్య వివాహాలు జరుగకుండా 100% నిర్మూలిస్తామని తీర్మానం" చేయడం జరిగింది. చివరగా సర్వాయి గ్రామ పంచాయతీని బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీగా" తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉంటామని విసిపిసి కమిటీ ఆధ్వర్యంలో ఆయా కమిటీల సభ్యులు, పిల్లలు గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. బాలల రక్షణ చట్టాలకు సంబంధించిన పోస్టర్లు ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యులు, విసిపిసి కమిటీ కన్వీనర్ నల్లెబోయిన గున్నమ్మ, ఆశ వర్కర్ నల్లెబోయిన కుమారి, హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు వృత్తి ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ సంతోష్,స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఇతర కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పరిధిలోని బాలబాలికలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# డిపెండెంట్ ఉద్యోగం పొందిన కార్మికులకు నియామక పత్రాలు అందజేయాలి

- కార్మిక సమస్యలు పరిష్కరించకుంటే జూన్ 2వ వారం సమ్మెకు పిలుపు...
- కారుణ్య నియామకాలలో పాత విధానాన్ని కొనసాగించాలి..
- 56 వేల కోట్ల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి...
- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్...



**భూపాలపల్లి మే 30 పీపుల్స్ డైరీ :** జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ రోజున మెడికల్ అన్ ఫిట్ పొందిన 400 మంది కార్మికుల పిల్లలకు ఉద్యోగ పత్రాలు అందజేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఈ నెల 25న కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలతో డిప్యూటీ సీఎం తో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు రకాల డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందని, అందులో ముఖ్యంగా జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గతంలో డిపేనెం డెంట్ ద్వార ఉద్యోగం పొందిన పిల్లలకు నియామక పత్రాలు అందజేయాలని కోరడం జరిగిందన్నారు. లేదంటే జూన్ 3న అన్ని జిఎం కార్యాలయాల ముందు డిపెండెంట్ కార్మికులతో ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే జూన్ రెండవ వారంలో సమ్మెకు పిలుపునివ్వడం జరుగుతుందని తెలిపారు. అట్లాగే కారుణ్య నియామకాలను పాత విధానంలో కొనసాగించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. కార్మికుల సొంతింటి పథకం అమలు, మారుపేరు సమస్యను ఉపముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందని,1982 83 లో కొంతమంది ఉద్యోగులను ఎంప్లాయ్మెంట్ కార్డు మీద మారుపేరులతో ఉద్యోగం పొందడం జరిగిందని ప్రస్తుతం వారి యొక్క మారుపేరు సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని కోరడం జరిగిందన్నారు. పెరుక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని, సింగరేణి కి ప్రభుత్వం చెల్లించవలసిన 56 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు. గతంలో గోల్డెన్ స్కీమ్ ద్వారా రిటర్మెంట్ పొందిన కార్మికులకు వెయ్యి రూపాయల మాత్రమే పింఛన్ వస్తుందని వారికి ప్రభుత్వం ఆసరా పింఛన్, ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. అనేకసార్లు గుర్తింపు సంఘంగా కార్మిక సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యానికి వివరించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం జాప్యం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని లేదంటే దశల వారి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా రాజ్ కుమార్ హెచ్చరించారు. జూన్ 3న జరిగే జిఎం కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమానికి డిపెండెంట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురుజేపెల్లి సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, తోట రామ్ చందర్, రవి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి మే 30 పీపుల్స్ డైరీ :** జిల్లాలో ధాన్యం దిగుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం రేగులగూడెంలోని రుద్ర జిన్నింగ్ మిల్, మీనాక్షి ఆగ్రో జిన్నింగ్ మిల్లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, వారి పంటకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకో వాలని సూచించారు. ధాన్యం దిగుమ తులలో జాప్యం లేకుండా అవసరమైన హమాలీలను అందు బాటులో ఉంచి అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. లారీల కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రవాణాకు ఉపయోగించే లారీలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. ఈ మేరకు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి రామకృష్ణకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా లారీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ధాన్యం నిల్వల కోసం రైస్ మిల్లులతో పాటు అదనంగా ఐదు ప్రాంతాల్లో గోదాములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కాంటా నిర్వహించి, ఆలస్యం చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలకమైన ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఎం రాములు, తహశీల్దార్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు వాయిదాలకు గైర్హాజరు

### నలుగురు నిందితుల అరెస్ట్, జైలుకు తరలింపు



**భీమదేవరపల్లి మే 30: (పీపుల్స్ డైరీ ) :** కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ,సకాలంలో వాయిదాలకు హాజరుకాని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి హుజరాబాద్ జైలుకు తరలించినట్లు ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపారు. గతంలో నమోదైన వివిధ కేసులకు సంబంధించి కోర్టు వాయిదాలు ఉన్నప్పటికీ,నిందితులు న్యాయస్థానం ముందు హాజరుకాకుండా నిర్లక్ష్యం వహించారు. గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల రవీందర్, వేల్పుల వెంకటేష్,చల్లూరి భాస్కర్,అలాగే కొప్పూర్ గ్రామానికి చెందిన గద్ద రామరాజు కోర్టు వాయిదాలకు హాజరుకాలేదు. నిందితుల గైర్హాజరీని తీవ్రంగా పరిగణించిన న్యాయమూర్తి, వారిపై నాన్-బైలబుల్ వారెంట్లు జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఆదేశాల మేరకు ముల్కనూర్ పోలీసులు శనివారం నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని హుజరాబాద్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ "వివిధ కేసుల్లో నిందితులుగా ఉన్నవారు,ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలందరూ తమకు కేటాయించిన కోర్టు వాయిదా తేదీల్లో తప్పనిసరిగా, సరైన సమయానికి న్యాయస్థానం ముందు హాజరుకావాలని కోరారు.

# పేదల వైద్య సహాయానికి ప్రభుత్వం అండ



**అక్కన్నపేట మండలం: (పీపుల్స్ డైరీ) మే 30 :** అక్కన్నపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసింది. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ కమిటీ చైర్మన్ జంగపెల్లి ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా ఉందని పేర్కొన్నారు. అక్కన్నపేట మండలానికి ఒకేసారి 53 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు కావడం ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి పొన్నం ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపారు.

# మరో అసోసియేషన్పై భగ్గుమన్న సత్యనారాయణ కాలనీవాసులు

### ఎన్నికలతో ఏర్పడిన సంఘానికి భిన్నంగా కొత్త అసోసియేషన్ ఏర్పాటుపై అభ్యంతరం



**మేడ్చల్ కీసర మే 30 (పీపుల్స్ డైరీ) :** ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని నాగారం డివిజన్ సత్యనారాయణ కాలనీలో మరో అసోసియేషన్ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే ఎన్నికల ద్వారా ఏర్పడిన సత్యనారాయణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కొనసాగుతుండగా, కొందరు వ్యక్తులు మరో అసోసియేషన్ను ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించేందుకు సన్నాహాలు చేయడం కాలనీలో చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామంపై పలువురు కాలనీవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతులను విస్మరించి తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకించారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు రెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో ఇప్పటికే నిబంధనల ప్రకారం నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించి, ఎన్నికలు నిర్వహించిన అనంతరం అసోసియేషన్ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనకుండా ఇప్పుడు ప్రత్యామ్నాయంగా మరో అసోసియేషన్ను ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమైతే కొత్తగా ముందుకు వస్తున్నవారు కూడా ఎన్నికల ద్వారా తమ నాయకత్వాన్ని నిరూపించుకోవాలని సూచించారు. ప్రస్తుతం సత్యనారాయణ స్వామి ఆలయంలో కొత్త అసోసియేషన్ ప్రమాణ స్వీకారం నిర్వహించనున్నట్లు ప్రచారం జరుగుతోందని, దీనిపై ఆలయ కమిటీ పెద్దలను సంప్రదించగా తమకు ఆ కార్యక్రమంతో ఎలాంటి సంబంధం లేదని వారు స్పష్టం చేసినట్లు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాలను వివాదాలకు వేదికగా మార్చడం మంచిది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. కాలనీ అభివృద్ధికి సంబంధించిన అంశాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ శాఖలతో సమన్వయం వంటి విషయాల్లో ఒకే వేదికపై కాలనీవాసులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం లేదా ప్రత్యేక వర్గాల ఆధారంగా వేర్వేరు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కాలనీలో ఐక్యత దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీవాసులు మాట్లాడుతూ, "ఎవరికీ వారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తే రేపు ప్రతి రోడ్డుకు ఒక అసోసియేషన్, ప్రతి వీధికి ఒక కమిటీ ఏర్పడే పరిస్థితి వస్తుంది. అప్పుడు కాలనీ సమస్యల పరిష్కారం కంటే విభేదాలే ఎక్కువ అవుతాయి" అని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సంఘాన్ని పక్కనపెట్టి కొత్త సంఘాలు ఏర్పాటు చేయడం వల్ల కాలనీవాసుల్లో గందరగోళం ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై సమగ్రంగా చర్చించేందుకు రోడ్డు నంబర్--5లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సమావేశానికి కాలనీ పెద్దలు, వివిధ కాలనీల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, యువత, మహిళలు, సీనియర్ పౌరులు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలు వెల్లడించాలని పిలుపునిచ్చారు. ఒకే కాలనీకి ఒకే ప్రతినిధి సంఘం ఉండాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుండగా, కొత్త అసోసియేషన్ ఏర్పాటుపై నెలకొన్న వివాదం ప్రస్తుతం స్థానికంగా హాట్టాపిక్గా మారింది. రానున్న రోజుల్లో ఈ వ్యవహారం ఎలాంటి మలుపు తిరుగుతుందనే అంశంపై కాలనీవాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# సి బి ఎస్ ఈ పరీక్ష నిర్వహించడంలో ప్రభుత్వం విఫలం

**బిఎస్పి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్...**




**హుస్నాబాద్, మే 30, ( పీపుల్స్ డైరీ ) :** మొన్నటికీ మొన్న నీట్ పరీక్ష నిర్వహించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం, నీట్ పరీక్ష రాసిన 22, లక్షల మంది విద్యార్థు ల జీవితాలను అయోమయానికి గురి చేసిన సంఘటన మరువకముందే మళ్లీ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జదీూజు( సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10ం 12 ) ఇంటర్మీడియట్ పరీక్ష పేపర్లు ఒకరికొకరికి తారు మారై ఫలితాలలో మెరిట్ విద్యార్థులు ఫెయిల్ కావడం, తక్కువ మార్కులు రావడం, కొందరి విద్యార్థులకు ఊహించిన దానికంటే ఎక్కువ మార్కులు రావడం కలకలం రేపింది. ఇట్టి ఆన్లైన్ పేపర్ల రీవాల్యుయేషన్ కొరకు నాలుగు లక్షల మంది విద్యార్థులు రివాల్యుయేషన్కు తమ వ్రాసిన మార్కుల పేపర్లు ఇవ్వాలని ఆన్లైన్ ఫీజు కూడా చెల్లించడం జరిగింది. ఇంత జరుగుతున్న మోడీ ప్రభుత్వం కు చీమ కుట్టినట్టు కూడా లేదు. ఢిల్లీకి చెందిన 12వ తరగతి విద్యార్థి వేదాంత్ తను రాసిన జవాబు పేపర్ జదీూజు నిర్వహించే బోర్డ్ కు ఆన్లైన్ స్క్రీన్ మీద నా జవాబు పత్రాలు చూపించాలని కోరితే వేరే పేపర్ అట్టి విద్యార్థికి పంపించడం జరిగింది. ఇట్టి పేపర్ ను ట్విట్టర్ ఖాతాలో నా జదీూజు పేపర్ మారింది. అని పోస్ట్ పెట్టి నాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇట్టి పోస్ట్ కు సంబంధించి బిజెపి పార్టీ కార్యకర్తలు నువ్వు పాకిస్తాన్ వాడు అంటూ ఆ 17 ఏళ్ల విద్యార్థిని ని ట్రోలింగ్ తో చాలా వేధింపులకు గురి చేశారు. చివరికి పరీక్ష నిర్వహించే " సి బి ఎస్ ఈ " అధికారులు తప్పు జరిగిందని ప్రకటించారు. బిజెపి పార్టీ కార్యకర్తలు, పరీక్ష నిర్వహించే అధికారులు కనీసం ఆ విద్యార్థికి క్షమాపణలు కూడా చెప్పలేదు. ఇంత జరిగిన బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడం ఈ సంఘటన మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని, విద్యార్థులకు అండగా ఉంటామని బీఎస్పీ పార్టీ పక్షాన తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వేల్పుల రాజు, ఎనగందుల శంకర్,దేగల వెంకటేష్, దుంద్ర రాంబాబు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


# కేశపూర్ నారాయణ సీబీఎస్ఈ బ్రాంచ్ ఎదుట నిరసన

**యు ఎస్ ఎఫ్ ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో**



**నిజామాబాద్, మే , 30(పీపుల్స్ డైరీ) :** నిజామాబాద్ రూరల్ లోని కేశపూర్ పరిధిలో గల నారాయణ సీబీఎస్ఈ స్కూల్ పేరుతో విషయం తెలుసుకొని యుఎస్ఎఫ్ఐ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల వలె అడ్మిషన్ కావాలంటూ వెళ్లి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసులో సిబ్బందిని కలవగా అక్కడ సిబ్బంది ఫీజులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియజేసి అడ్మిషన్లు జరుగుతున్నట్లు మరియు ఫీజుల వివరాలు దయచేసి బయట ఎవరికి చెప్పకండి మా ఉద్యోగాలు పోతాయి అంటూ బతిలాడినట్లు లియుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి, సిద్ధాల నాగరాజు లు మాట్లాడుతూ అప్పటివరకు అడ్మిషన్లు తీసుకున్న సిబ్బంది మమ్ముల్ని చూడగానే ఆఫీస్ కు తాళాలు వేసుకొని పారిపోయడం జరిగిందని అన్ని రకాల పర్మిషన్లు ఉన్నట్లయితే న్యాయబద్ధంగా ప్రభుత్వ అనుమతులు తోటి నిర్వహిస్తున్నట్లయితే పారిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రులు మేల్కొని ఇప్పటికే అక్కడ అడ్మిషన్లు తీసుకున్నటువంటి వారు తమ డబ్బులు వెనక్కి తీసుకోవాలని కొత్తవారు ఎవరు కూడా అడ్మిషన్లు తీసుకోవద్దని విద్యాశాఖ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే సీజ్ చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి విద్యార్థి సంఘాలుగా ఆ బాధ్యత మేమే తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మారుతి, జిల్లా కమిటీ సభ్యులు సతీష్,భీమశంకర్, శివ, విశాల్, ఏఐఎఫ్డిఎస్ నాయకులు వినోద్, టీజీవీపీ నాయకులు సిద్దు ప్రణయ్ లు పాల్గొన్నారు..

# ఘనంగా పోచమ్మతల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



**సైదాపూర్ మే 30 ( పీపుల్స్ డైరీ) :** సైదాపూర్:మండలంలోని పెర్కపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉదయం నుండి అర్చక బృందం సుబ్రహ్మణ్య శర్మ,శంకర శర్మ, శ్రీనివాస్ శర్మల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి వారికి,పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను భక్తుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.గణపతి పూజ, పుణ్య వాచనం, రక్షాబంధనం, అఖండ దీపారాధన,నవగ్రహ, దంపతులచే హోమం కార్యక్రమాలను నిర్వహించారు.సాయంత్రం గ్రామ మహిళలచే కుంకుమార్చన, మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు.దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న భక్తులకు,గ్రామస్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 31న ఆదివారం సాయంత్రం పోచమ్మ తల్లికి పెద్ద ఎత్తున బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ భవిత శ్రీనివాస్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతరాజు భవిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ బొల్ల పరమేశ్వర్,వార్డు సభ్యుడు కాశవేణి రవీందర్, గ్రామస్తులు ముత్యాల మల్లేష్ యాదవ్,పోతరాజు శ్రీనివాస్, బోళ్ల శంకరయ్య,పోతరాజు శ్రీనివాస్,తిప్పని కుమార్, పోతరాజు శ్రీనివాస్,లక్కర్స్ బుచ్చయ్య,పోతరాజు అనిల్, జక్కోజు సుదర్శన్,పోతరాజు మల్లయ్య, పోతరాజు సాయిబాబా,బోల్ల శ్రీధర్, పోతరాజు అనిల్,లక్కర్స్ హరీష్, తిరుమలేష్, పోతరాజు వెంకటేశ్వర్లు,తిప్పని దేవయ్య, పోతరాజు కర్ణాకర్, పోతరాజు కనకయ్య,తిప్పని సురేష్,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన సిబ్బందికి వీడ్కోళ్ళు కార్యాక్రమం



**నిజామాబాద్, మే 30(పీపుల్స్ డైరీ) :** పోలీస్ శాఖలో మే 31 న "వదవి విరమణ" నేపద్యంలోని వారి వివరాలు,మే నెలలో పదవి విరమణ చేసిన సిబ్బంది వివరములు 1) అహమ్మద్ అబ్దుల్ బషీర్, ఆఫీస్ సూపరింటెండెంట్ నిజామాబాద్ మొత్తం సర్వీస్ 41 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసి పదవీ విరమణ పొందినారు. 2.బాదావత్ శివరాం, ఎస్సై సి.సి.ఆర్బి , నిజామాబాద్ మొత్తం సర్వీసు పోలీస్ శాఖలో (37) సంవత్సరాలు పూర్తి చేసి నేడు పదవి విరమణ పొందినారు. 3.గైక్వాడ్ అప్పారావు, ఎస్.ఐ ,ఆర్మూర్ పి.ఎస్, నిజామాబాద్ పోలీస్ శాఖలో ( 42 ) సం॥ ల సర్వీసు పూర్తి చేసి " పదవి విరమణ" పొందినారు. 4.సేరుపల్లె మొగులయ్య, ఎస్సై, మాక్లూర్ పి.ఎస్ నిజామాబాద్ పోలీస్ శాఖలో (37) సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి నేడు పదవీ విరమణ పొందినారు. 5. ముచ్చ లింగారావు, ఏ.ఎస్.ఐ, సి.ఎస్.బి , నిజామాబాద్ పోలీస్ శాఖలో (36) సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసి నేడు పదవీ విరమణ పొందినారు. 6.మస్కే జీవన్ , హెడ్ కానిస్టేబుల్ -2817, ఆర్మూర్ పి.ఎస్, నిజామాబాద్ పోలీస్ శాఖలో మొత్తం సర్వీసు (33) సంవత్సరములు పూర్తి చేసి నేడు పదవి విరమణ పొందినారు నేడు వీరి పదవి విరమణ" వీడ్కోలు కార్యక్రమం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. వీరికి శాలువాలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది.ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని , మీరు పోలీస్ డిపార్టుమెంటు కు చేసిన సేవలు ఎంతో ఘననీయమని పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని,మీరు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోలు సందర్భంగా అదనపు డీ.సీ.పీ (అడ్మిన్) శ్రీ ఎన్. శుభం ప్రకాష్ , హోంగార్డ్స్ ఏ.సి.పి శ్రీ కె. దీపక్ చంద్ర, ఆఫీస్ సూపరెంటెంట్లు శ్రీ శంకర్ , శ్రీ ఎ. జగతి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , రిజర్వు ఇన్స్పెక్టర్ (అడ్మిన్) శ్రీ ధరణి కుమార్, (ఎం.టీ.ఓ) ఎస్.శేఖర్ బాబు , (వెల్ఫేర్ / హోంగార్డ్స్ ) సతీష్ , పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ షకీల్ పాషా, పదవి విరమణ వారి కుటుంబ సభ్యులు హాజరుకావడం జరిగింది.

# పేకాట స్థావరంపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

- **9 మంది పేకాట రాయుళ్లు పట్టివేత -- వాహనాలు, మొబైల్ ఫోన్లు, నగదు స్వాధీనం**



**నిజామాబాద్, మే ,30(పీపుల్స్ డైరీ)** పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్. ఆదేశాల మేరకు , సీసీఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ సిబ్బంది అక్రమ కార్యకలాపాల నిర్మూలనలో భాగంగా శనివారం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంతెన గ్రామంలో మెరుపు దాడి నిర్వహించారు.విశ్వసనీయ సమాచారం మేరకు మంతెన గ్రామంలోని గురుడు కాపు సంఘం భవనంలో కొందరు వ్యక్తులు అక్రమంగా పేకాట నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న చీతా ఫోర్స్ బృందం వెంటనే అక్కడికి చేరుకొని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టింది. పోలీసులు దాడి నిర్వహించిన సమయంలో పలువురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు.ఈ దాడిలో మొత్తం 9 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 10 మొబైల్ ఫోన్లు , 3 కార్లు , 1 మోటార్ సైకిల్ రూ. 4,880 నగదును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న నగదు , వాహనాలు , మొబైల్ ఫోన్లు నిందితులను తదుపరి విచారణ , చట్టపరమైన చర్యల నిమిత్తం ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓకు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ పేకాట , జూదం వంటి అక్రమ కార్యకలాపాలు కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీయడంతో పాటు సామాజిక శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేం దుకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. అక్రమ పేకాట, జూదం, మద్యం, మాదకద్రవ్యాలు మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాంతాల్లో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.

# నేడు ఘనపురం సాయమ్మ వేయి పున్నమి వెన్నెలల వేడుక!

- **హాజరుకానున్న తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత**

**నిజామాబాద్, మే , 30( పీపుల్స్ డైరీ) :**నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గాజుల్ పేట్ కు చెందిన ప్రేమమయి, త్యాగశీలి, వాత్సల్యానికి ప్రతీక, నిరంతర మార్గదర్శి, ఘనపురం వారి దైవ సమానురాలు మార్కండేయ బాంధవులు దివంగత జక్కుల నర్సమ్మ శంకర్ పుణ్య దంపతులకు 1946లో ఘనపురం సాయమ్మ జన్మించింది.80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని సాయమ్మ పుత్ర రత్నాలు ఘనపురం శ్యాంసుందర్, ప్రముఖ కవి, ప్రఖ్యాత వ్యాఖ్యాత, తెలంగాణ రచయితల సంఘం (తెరసం) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఘనపురం దేవేందర్, కుమార్తె ఘనపురం (యెర్రగుంట) నాగమణి మరియు కుటుంబ సభ్యులు సహస్ర చంద్ర దర్శనం(వేయి పున్నమి వెన్నెలల వేడుక) మహోత్సవం సందర్భంగా వైదిక వేద విద్వాంసులు పరమ పూజ్య ఆచార్య శ్రీధరానంద భారతీ స్వాముల వారిచే మే 31 ఆదివారం రోజు సాయంత్రం 5 గంటల నుండి నవ్య భారతి గ్లోబల్ స్కూల్లో సహస్ర చంద్ర దర్శనం, ఆయుష్కామ హోమము, తులాభారము,ఆత్మీయ కవి సమ్మేళనం నిర్వహిస్తారని ఘనపురం దేవేందర్ అనుచరులు తిరుమల శ్రీనివాస్ ఆర్య, కంకణాల రాజేశ్వర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్త మల్లారం పీఠాధిపతి పిట్ట కృష్ణ స్వామి మహారాజ్ రానున్నారు.ఈ సందర్భంగా శ్రీధరానంద భారతీ స్వామి మీడియాతో మాట్లాడుతూ ఈ వేడుక నిర్వహించడంతో వ్యక్తి యొక్క దీర్ఘాయుష్షు పెరిగి




సంపూర్ణ ఆరోగ్యం, కుటుంబ శ్రేయస్సు, మంచి ఆరోగ్యవంతులై శాంతి లభిస్తుంది. వృద్ధాప్యంలో మానసిక, శారీరక బలం చేకూరి సకల సమస్యల నుండి ఆధ్యాత్మిక విముక్తి పొందవచ్చు అని అన్నారు. ఇట్టి మహత్కార్యంలో ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, హితైషులు, బంధుమిత్రులు, కవులు, కవయిత్రులు, కళాకారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని నిర్వాహకులు కోరారు.

# వరి కొయ్యకాలు కాల్చవద్దు..రైతులకు అవగాహన కల్పించిన ఏ ఈ ఓ శ్రీలత



**అక్కన్నపేట మండలం: (పీపుల్స్ డైరీ) మే 30 :** అక్కన్నపేట మండలం రామవరం క్లస్టర్ పరిధిలోని హతిరం తండా గ్రామంలో వరి కొయ్యకాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయ విస్తరణ అధికార శ్రీలత రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే కొయ్యకాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలో ఉండే వానపాములు, బ్యాక్టీరియా, శిలీంద్రాలు వంటి ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. దీంతో నేలలో సేంద్రియ పదార్థం తగ్గిపోయి, భూసారం క్షీణించే ప్రమాదం ఉందన్నారు.అదేవిధంగా పంట అవశేషాలను కాల్చడం వల్ల కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మీథేన్ వంటి హానికర వాయువులు వాతావరణంలోకి విడుదలై పర్యావరణ కాలుష్యానికి దారితీస్తాయని, ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.పంట అవశేషాల నిర్వహణలో భాగంగా రైతులు రోటవేటర్ వంటి యంత్రాల సహాయంతో వాటిని భూమిలో కలియదున్నాలని, అవశేషాలు త్వరగా కుళ్లేందుకు వేస్ట్ డికంపోజర్ లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వినియోగిం చాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణ చట్టం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.27 ప్రకారం పంట అవశేషాలను బహిరంగంగా కాల్చడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.5 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి-సోమ, ఉప సర్పంచ్ వినోద్, శ్రీరామ్ తండా సర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

అక్కన్నపేట మండలం రామవరం క్లస్టర్ పరిధిలోని హతిరం తండా గ్రామంలో వరి కొయ్యకాలు కాల్చడం వల్ల కలిగే నష్టాలపై వ్యవసాయ విస్తరణ అధికార శ్రీలత రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి కోత అనంతరం పొలాల్లో మిగిలిపోయే కొయ్యకాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నేలలో ఉండే వానపాములు, బ్యాక్టీరియా, శిలీంద్రాలు వంటి ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. దీంతో నేలలో సేంద్రియ పదార్థం తగ్గిపోయి, భూసారం క్షీణించే ప్రమాదం ఉందన్నారు.అదేవిధంగా పంట అవశేషాలను కాల్చడం వల్ల కార్బన్ డైఆక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, మీథేన్ వంటి హానికర వాయువులు వాతావరణంలోకి విడుదలై పర్యావరణ కాలుష్యానికి దారితీస్తాయని, ప్రజల్లో శ్వాసకోశ సంబంధిత వ్యాధులు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.పంట అవశేషాల నిర్వహణలో భాగంగా రైతులు రోటవేటర్ వంటి యంత్రాల సహాయంతో వాటిని భూమిలో కలియదున్నాలని, అవశేషాలు త్వరగా కుళ్లేందుకు వేస్ట్ డికంపోజర్ లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వినియోగిం చాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణ చట్టం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.27 ప్రకారం పంట అవశేషాలను బహిరంగంగా కాల్చడం నిషేధమని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.5 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మి-సోమ, ఉప సర్పంచ్ వినోద్, శ్రీరామ్ తండా సర్పంచ్ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సంపత్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశం

- **పాల్గొన్న హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు**



**హుజురాబాద్ టౌన్ మే 30 (పీపుల్స్ డైరీ) :**హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బూత్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే అన్ని మండలాల్లో మండల కమిటీలు, అనుబంధ సంఘాల కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడు తూ, రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ, సలహాలు, సూచనల ను సమావేశంలో వివరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, పార్లమెంట్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ కోఆర్డినేటర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 9 మంది ఉగ్రవాదుల అరెస్ట్

- పాక్ ఐఎస్ఐ, దావూద్ ఇబ్రహీంతో లింకులు..
- ఢిల్లీ, ముంబైలలో దాడులకు వ్యూహం పన్నిన వైనం
- విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లే లక్ష్యంగా దాడులకు యత్నం
- భద్రతను కట్టుదిట్టం చేసిన పోలీసులు



**పీపుల్స్‌డైరీ–న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు దేశ ఆర్థిక రాజధాని ముంబై నగరాలన్ని కూడా రక్తసిక్తం చేసేందుకు పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ, అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీంకు చెందిన డీ కంపెనీ పన్నిన అత్యంత ప్రమాదకరమైన ఉగ్రకుట్రను భద్రతా దళాలు విజయవంతంగా భగ్నం చేశాయి. ఢిల్లీ, ముంబై నగరాల్లోని కీలక ప్రాంతాలపై దాడులకు వ్యూహం పన్నిన తొమ్మిది మంది ఉగ్రవాదులను ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం శనివారం అరెస్ట్ చేసింది. నిందితుల నుంచి భారీ ఎత్తున అత్యాధునిక ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మందుగుండు సాగ్రిని స్వాధీనం చేసుకుంది.

అణు కర్మాగారాలు, విమానాశ్రయాలే లక్ష్యంగా..!

అరెస్ట్ అయిన ఉగ్రవాదులు ఢిల్లీ, ముంబై, పంజాబ్ ప్రాంతాలకు చెందిన వారని.. వీరిలో కొందరు విదేశీ పౌరులు కూడా ఉన్నారని అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. దేశంలోని అత్యంత కీలకమైన రక్షణ, భద్రతా కేంద్రాలు, విమానాశ్రయాలు, ప్రధాన రైల్వే స్టేషన్లు, అణు విద్యుత్ కేంద్రాలు, పవర్ ప్లాంట్లను ధ్వంసం చేయడమే లక్ష్యంగా ఈ ముఠా రంగంలోకి దిగినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపాయి. భద్రతా బలగాలపై ఆత్మాహుతి దాడులకు, ఐఈడీ పేలుళ్లకు వీరు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

ఈ ఉగ్రవాద మాడ్యూల్ కదలికలపై గత కొన్ని రోజులుగా భద్రతా సంస్థలు నిరంతరం నిఘా ఉంచాయి. శనివారం పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి వీరిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ ముఠాకు సరిహద్దుల అవతల నుంచి నిధులు అందుతున్నాయని, విదేశాల్లో ఉంటూ కొందరు హ్యాండ్లర్లు వీరిని నడిపిస్తున్నారని కూడా ఢిల్లీ పోలీసులు తెలిపారు. అయితే వారు ఎవరనేది తెలుసుకునేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు కూడా వెల్లడించారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను వెల్లడించడానికి ఈరోజు మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రత్యేక విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు.

ఢిల్లీలోని ప్రముఖ కార్యాలయాలు, రద్దీగా ఉండే ప్రాంతాలను టార్గెట్ చేసుకుని వాహన ఆధారిత పేలుళ్లు, కాల్పుల దాడులు జరిగే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి సమాచారం రావడంతో.. ఢిల్లీ వ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించారు. అన్ని జిల్లాల పోలీసు యూనిట్లు, కేంద్ర పారామిలట్రీ దళాలు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. గతేడాది ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబు పేలుడులో 15 మంది మరణించగా.. పలువురు గాయపడిన ఉదంతం దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఆ ఘటనలో ఫరీదాబాద్‌లోని అల్ ఫలా యూనివర్సిటీలో పని చేస్తున్న కాశ్మీరీ వైద్యుడు ఉమర్ ఉన్ నబీతో పాటు ముజమ్మిల్ షకీల్ గనాయ్, అదీల్ అహ్మద్ రాథర్ వంటి 'వైట్ కాలర్' ఉగ్రవాదుల హస్తం ఉన్నట్లు తేలింది. వీరంతా పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్, అల్ ఖైదా అనుబంధ అన్సార్ గజ్వతుల్ హింద్ సంస్థలతో సంబంధాలు కలిగి ఉన్నారు. పాత ఘటనల నేపథ్యంలో ప్రస్తుత అరెస్టులు దేశ భద్రతా పరంగా అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# టీచర్ల పట్ల ప్రభుత్వం తీరు గర్హనీయం

- మండుటెండల్లో జనగణన విధులు
- సర్వీస్ బుక్ ఆన్లైన్ - హెల్త్ కార్డ్స్ అంటూ హడావిడి
- ఇబ్బందులను పట్టించుకోని అధికారులు
- బీసీటియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి



**పీపుల్స్‌డైరీ–కాజీపేట :** ప్రజల దృష్టిలో సర్కారు బడుల టీచర్లకు వేసవి సెలవులను ఇచ్చింది... కానీ వేసవి సెలవులలో.. ప్రభుత్వ టీచర్లు రికార్డు సృష్టిస్తున్న మండుటెండల మధ్య.. తీవ్రమైన వడగాల్పులతో అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా జనగణన విధులతో సతమతమవుతున్నారనీ బీసీ టీచర్స్ యూనియన్ (బిసిటియు) వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల సాంబమూర్తి తెలిపారు. కాజీపేట ఫాతిమా నగర్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మే మొదటి వారం నుంచి.. జూన్ 9వ తేదీ వరకు జనగణన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇలా జనగణన విధులతో ముందుకు సాగుతున్న టీచర్లకు ప్రభుత్వ ఆదేశాలు ఇబ్బందిగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. బడిబాటలో పాల్గొనాలనే ఉత్తర్వులను జారీ చేసిన ప్రభుత్వం ఆ తర్వాత జనగణన విధులలో లేని టీచర్లు మాత్రమే బడిబాట కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారన్నారు. ఈ బడిబాట కొనసాగుతున్న క్రమంలోనే.. మళ్లీ జనగణన విధులను నిర్వర్తిస్తున్న టీచర్లకు ఇబ్బందిగా మారే విధంగా ప్రభుత్వం సర్వీస్ బుక్ ఆన్లైన్ ప్రక్రియను చేపట్టడం విచారకరమన్నారు. అలాగే హెల్త్ కార్డుల ప్రక్రియను కూడా పూర్తి చేయాలని హుకుం జారీ చేసిందనీ తెలిపారు. అటు సర్వీస్ బుక్కు ఆన్లైన్ చేయాలన్నా.. ఇటు హెల్త్ కార్డు ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నా.. ప్రభుత్వ టీచర్లు వారి వారి బడులకు వెళ్లాల్సిందేనని వివరించారు. జనగణన విధులకు వెళ్లలేక ప్రభుత్వ టీచర్లు వారు పనిచేస్తున్న బడులకు పరుగులు తీస్తున్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న వివరాలను సర్వీస్ బుక్ లో నమోదు చేయించడానికి టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఒక్కో మండలంలో ఒక్కో విధంగా సర్వీస్ బుక్కు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియ కొనసాగుతూ ఉండడంతో టీచర్లు రకరకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. జనగణ విధుల్లో సర్కారు బడుల టీచర్లు బిజీగా ఉన్నారని.. సర్వీస్ బుక్కు ఆన్లైన్ ప్రక్రియను, హెల్త్ కార్డు వివరాల నమోదు ప్రక్రియను వాయిదా వేయాలని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వానికి విన్నపాలు చేసిన స్పందన కరువైందన్నారు. జనగణన విధులలో టీచర్లు ఉండడంతో.. ఈసారి బడిబాట లక్ష్యం నెరవేరకపోవచ్చుననే అనుమానాలను ప్రధానోపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారనీ తెలిపారు. ఇటువంటి సమయంలో సర్వీస్ బుక్ ఆన్లైన్ ప్రక్రియ.. హెల్త్ కార్డు వివరాల నమోదు కార్యక్రమాన్ని వాయిదా వేసే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని బిసిటియు కోరుతుందన్నారు.

# మామునూరు నాలుగో బెటాలియన్లో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం

**పీపుల్స్‌డైరీ–వరంగల్ :** మామనూర్ నాలుగు బెటాలియన్‌లో శనివారం బెటాలియన్ నందు మూర్తుజా రెహమాన్ అసిస్టెంట్ కమాండెంట్, ఎన్.రాంచందర్ ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి హాజరు అయ్యి పదవీ విరమణ పొందుతున్న అసిస్టెంట్ కమాండెంట్ మూర్తుజా రెహమాన్, ఎఆర్ఎస్ఐ రాంచందర్‌లకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా కమాండెంట్ డి.శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... మూర్తుజా రెహమాన్ ఆర్ఎస్సైగా భర్తీ అయి అచ్చలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ కమాండెంట్ స్థాయికి వచ్చారని, పోలీస్ శాఖలో ఇంటెలిజెన్స్, ఆక్టోపస్, 1,8,17, 4వ బేటాలియాన్లలో విధులు నిర్వర్తించారని సుధీర్ఘ కాలం పోలీసు శాఖలో విధులు నిర్వర్తించారని, అలాగే రాంచందర్ కానిస్టేబుల్ గా భర్తీ అయి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని, తమ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్స్ లేకుండా పదవీ విరమణ పొదుతున్నారని తెలియజేసారు. పదవీ విరమణ తర్వాత తమ కుటుంబంతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలపడం జరిగింది. వారికి రావాల్సిన సిసిఎస్ నగదు మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ వీరన్న, రాజేందర్ రిజర్వు ఇన్స్పెక్టర్స్ కార్తీక్,సర్వర్, పురుషోత్తం రెడ్డి,వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్,కృష్ణ అధికారులు మరియు బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.



# అలా అయితే పోటీ నుంచి తప్పుకుంటారా.. బీఆర్ఎస్‌కు రేవంత్ రెడ్డి సవాల్

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** రైతు డిస్కం ఏర్పాటు విషయంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తోన్న ఆరోపణలపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టినా, ఉచిత విద్యుత్ ను నిలిపివేసినా తాము ఎన్నికల్లో పోటీచేయబోమని.. ఒకవేళ మీటర్లు బిగించకుండా ఉచిత విద్యుత్ కొనసాగిస్తే పోటీ నుంచి బీఆర్ఎస్ తప్పుకుంటుందా? అని సవాల్ విసిరారు. దేశంలో తొలి సారి రైతు డిస్కం ఏర్పాటుచేశామని, 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ కోసమేనని సీఎం స్పష్టం చేశారు.

అంతేకాదు, రైతు పండించే ప్రతి గింజను తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పునరుద్ఘాటించారు. కనీస మద్దతు ధరను నిర్ణయించిన కేంద్రం.. రైతు పండించిన పంటను కొనుగోలు చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి అని అన్నారు. 'రాష్ట్రం కొనుగోలుచేసిన ప్రతి గింజను కేంద్రం కొనాలని, లేకుంటే బీజేపీ నేతల ఇళ్ల వద్ద నిరసనలు చేపడతాం' అని హెచ్చరించారు. పంట మార్పి డిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. హరీష్ రావు చెప్పిన ధరకే బియ్యం అమ్ముతామని, సన్న వడ్లకు రూ.500 బోనస్ కొనసాగిస్తామని రేవంత్ తెలిపారు.

"రైతులకు 24 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం.. విద్యుత్ వినియోగాన్ని దీనికి అనుసంధానం చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుంది.. ఏడాదికి మేము రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్లు రుణాలు తీరుస్తున్నాం.. కానీ, మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు మాట్లాడటం లేదు... రూ.54 వేల కోట్లు రుణం తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్బీఎం పరిధి దాటి రుణాలు చేయడానికి అనుమతి లేదు" అని పేర్కొన్నారు. 'బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్ మీద ఒట్టేసి హరీశ్‌రావు చెప్పాలి. గతంలో వైఎస్సార్ దగ్గరికి హరీష్ వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారు? ఎవరిని కలుస్తున్నారో.. నాకు తెలుసు.. కానీ చెప్పను.. పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లారు? బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో ఎటువంటి అనుమానమే లేదు" అని అన్నారు. సీబీఎస్ఈలో ప్రశ్నాపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామీ సంస్థ అని ఆరోపించారు.

# నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడిగా కిరణ్ కుమార్ నియామకం



వరంగల్ మే 30 (పీపుల్స్‌డైరీ) : నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా అమ్మ కిరణ్ కుమార్ కురుమను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా అమ్మ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, బీసీల సంక్షేమం, సామాజిక న్యాయం, విద్యార్థుల అభ్యున్నతి కోసం నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బొమ్మ రంజిత్, ఉమ్మడి వరంగల్ జిల్లా కురుమ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంచు ప్రభాకర్, కురుమ కుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు బెల్లం బాలరాజు కురుమ పాల్గొని అమ్మ కిరణ్ కుమార్‌కు బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బలంగా పాకిస్థాన్ కరెన్సీ

(మొదటి పేజీ తరువాయి)



గత 12 ఏళ్లలో భారత రూపాయి విలువ డాలర్ తో పోల్చితే ఏకంగా 62 శాతం క్షీణించింది. 2014 లో ఒక డాలర్ విలువ రూ. 58.94 గా ఉండగా.. ప్రస్తుతం అది దాదాపు రూ. 95 కు చేరింది. భారత్ లో పరిస్థితి ఇలా ఉంటే దాయాది దేశం పాకిస్థాన్ లో మాత్రం పరిస్థితి మరోలా ఉంది. అక్కడ రూపాయి విలువ స్థిరంగా ఉండటం గమనార్హం. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సౌదీ అరేబియా నుంచి అందిన ఆర్థిక సహాయం, అంతర్జాతీయ బాండ్ మార్కెట్ లోకి పాకిస్థాన్ తిరిగి ప్రవేశించడం వల్ల పెట్టుబడి దారుల్లో నమ్మకం పెరిగింది.

ఇక పాకిస్థాన్ విదేశీ మారక నిల్వలు వేగంగా మెరుగయ్యాయి. మార్చి త్రైమాసికంలో నమోదైన కరెంట్ అకౌంట్ మిగులు వల్ల యూఎస్ డాలర్ పై ఉన్న ఒత్తిడి తగ్గింది. అలాగే విదేశాల నుంచి వచ్చే డబ్బు స్థిరంగా పెరగడం, చమురు ధరలు అదుపులో ఉండటం వల్ల గత ఆరు నెలల్లో పాకిస్థాన్ రూపాయి డాలర్ తో పోల్చితే 1.31 శాతం బలపడింది.

మరోవైపు భారత్ లో రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి ఆర్బీఐ ప్రణాళికలు రచిస్తోంది. రూపాయి విలువ మరింత పడిపోకుండా నిరోధించడానికి.. 2013 ఆర్థిక సంక్షోభం సమయంలో ఉపయోగించిన పాత వ్యూహాలనే మళ్లీ అమలు చేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భావిస్తోందని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బ్లూమ్ బర్గ్ న్యూస్ తో పేర్కొన్నారు. వాటి వివరాలు చూస్తే.. వడ్డీ రేట్లను పెంచడం, అదనపు కరెన్సీ స్వాప్ లను నిర్వహించడం, రూపాయి విలువను స్థిరీకరించడానికి విదేశీ పెట్టుబడిదారుల నుంచి డాలర్లను సేకరించడం లాంటివి చేస్తోంది.

# హైదరాబాద్ తాగునీటి కష్టాలకు చెక్

- 3 కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి యోచన?
- ముఖ్యంగా పాతబస్తీకి తాగునీటి ఊరట
- రూ.50 కోట్లతో మూడు కొత్త రిజర్వాయర్లు!
- బండ్లగూడ పరిధిలోని కాలనీలకు కృష్ణానీరు

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగర తాగునీటి అవసరాలను తీర్చేందుకు, ముఖ్యంగా పాతబస్తీ ప్రాంతంలో నీటి ఎద్దడిని శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం కీలక అడుగు వేసింది. చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కొత్తగా మూడు తాగునీటి రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ శుక్రవారం ప్రభుత్వం పరిపాలన ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో బండ్లగూడ పరిసర ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా ఆధునీకరించనున్నారు.

ఈ నూతన ప్రాజెక్టు ద్వారా బండ్లగూడ పరిధిలోని మొఘల్ కాలనీ, క్రిస్టల్ టౌన్‌షిప్, కోహినూర్ గోల్డ్ స్టోన్, లేక్‌వ్యూ కాలనీ, మదీనా కాలనీ, గోల్డెన్ హిల్స్, హనుమాన్ టెంపుల్ ఏరియా వంటి అనేక కాలనీలకు కొత్తగా అంతర్గత పైపులైన్ వ్యవస్థను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 2.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు కలిగిన 3 అత్యాధునిక ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లను నిర్మించనున్నారు. వీటితో పాటు నీటి శుద్ధీకరణ కోసం ప్రత్యేకంగా క్లోరిన్ గదులను కూడా నిర్మిస్తారు. ఈ మూడు రిజర్వాయర్లను లేక్‌వ్యూ హిల్స్, బాలాపూర్ క్యాంపస్, కృష్ణారెడ్డి నగర్ ప్రాంతాలలో నిర్మించేందుకు జలమండలి స్థలాలను సిద్ధం చేసింది.

సింగూరులో అత్యవసర పంపింగ్ ఏర్పాట్లు

ఒకవైపు పాతబస్తీలో కొత్త ప్రాజెక్టులు ప్రారంభమవుతుండగా.. మరోవైపు నగరానికి తాగునీటిని అందించే కీలకమైన సింగూరు జలాశయంలో నీటి నిల్వలు వేగంగా అడుగుంటుతున్నాయి. ప్రస్తుత వేసవి తీవ్రత దృష్ట్యా జూన్ 1 నుంచి ఇక్కడి నుంచి అత్యవసరంగా నీటిని పంపింగ్ చేయడానికి జలమండలి రంగం సిద్ధం చేసింది. ఈ ఏర్పాట్లపై జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ కె.అశోక్‌రెడ్డి ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశాన్ని నిర్వహించినట్టు సమాచారం. నగర ప్రజలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ పంపింగ్ వ్యవస్థను అప్రమత్తం చేయాలని ఆదేశించారు.



**కృత్రిమ రంగులు, నాణ్యత లేని నూనెలతో ఆరోగ్యం ఆగం...**

**జిల్లాలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు**

**నోరూరించే ఫాస్ట్‌ఫుడ్ వెనుక దాగున్న అనారోగ్య భయం**

**ఫాస్ట్‌ఫుడ్ మోజులో ఆరోగ్యం గాలికొదిలేస్తున్న వైనం**

**నిద్రపోతున్న ఫుడ్‌సేఫ్టీ అధికారులు**

**లాభాపేక్షతో రెస్టారెంట్ల నిర్వాహకుల మాయాజాలం**

**ఆహార భద్రత తనిఖీలపై ప్రజల్లో సందేహాలు**

# రంగుల మాయ...ఆరోగ్యం పాయే!

**మహబూబాబాద్, మే 30 (పీపుల్స్ డైరీ) :** జిల్లావ్యాప్తంగా హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. పట్టణాలు, గ్రామాల్లోనూ కొత్త కొత్త ఆహార విక్రయ కేంద్రాలు వెలుస్తుండగా, వాటిలో అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. లాభాపేక్షతో కొందరు నిర్వాహకులు నాణ్యత లేని నూనెలు, కృత్రిమ రంగులు, అధిక మోతాదులో మసాలా దినుసులు వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా యువత, చిన్నారులను ఆకర్షించే ఫాస్ట్‌ఫుడ్ పదార్థాల్లో రంగులు, రుచిని పెంచే పదార్థాలు అధికంగా ఉపయోగిస్తున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. ఒకసారి ఉపయోగించిన వంట నూనెను పలుమార్లు వేడి చేసి వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో హోటళ్లు, బిర్యానీ పాయింట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు కొనసాగుతున్నప్పటికీ ఆహార భద్రతా ప్రమాణాల అమలుపై పర్యవేక్షణ మరింత పెరగాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. కిచెన్ల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానాలపై తరచూ తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. ఆహార భద్రతా శాఖ ప్రత్యేక బృందాలతో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## హామీల అమలులో ముందంజలో యాకన్న

**మారుతి కాలనీలో ముమ్మర అభివృద్ధి పనులు**

**పారిశుద్ధ్యం, వీధి దీపాల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన వసతులు**



**నర్సింహులపేట, మే 30 (పీపుల్స్ డైరీ) :** నర్సింహులపేట గ్రామపంచాయతీ 5వ వార్డు సభ్యుడు కొంపెల్లి యాకన్న ఎన్నికల హామీల అమలులో ముందంజలో నిలుస్తున్నారు. మారుతి కాలనీ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పలు మౌలిక సదుపాయాల పనులు చేపడుతూ స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు చర్యలు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. దోమల వ్యాప్తి నివారణకు కూడా అవసరమైన చర్యలు అమలు చేస్తున్నట్లు కాలనీవాసులు తెలిపారు. కాలనీలో చాలాకాలంగా నెలకొన్న వీధి దీపాల సమస్యను గుర్తించిన యాకన్న, పలు ప్రాంతాల్లో కొత్త వీధి దీపాల ఏర్పాటు చేపట్టారు. దీంతో రాత్రి వేళల్లో ప్రజల రాకపోకలకు సౌకర్యం కలగడంతో పాటు భద్రతా వాతావరణం మెరుగుపడిందని స్థానికులు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి కోసం అందుబాటులో ఉన్న నిధులను వినియోగించడంతో పాటు అదనపు వనరులను సమకూర్చేందుకు కృషి చేస్తున్నారని ప్రజలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకతగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న యాకన్న సేవలను మారుతి కాలనీ ప్రజలు అభినందిస్తున్నారు.

# ప్రేమ పేరుతో మోసం..?

## న్యాయం దొరకలేదనే నిరాశతో చీమల మందు తాగిన యువతి

**బాధిత కుటుంబం కన్నీటి విజ్ఞప్తి -- ఘటనపై సమగ్ర విచారణకు డిమాండ్**



**నర్సింహులపేట, మే 30 (పీపుల్స్ డైరీ) :** ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి, చివరకు మాట మార్చడంతో ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన నర్సింహులపేట మండలంలోని లోక్య తండా గ్రామపంచాయతీ పరిధిలోని మూడు తండాలో తీవ్ర కలకలం రేపింది. ప్రేమ, నమ్మకం, భవిష్యత్తుపై ఆశలతో సాగిన బంధం చివరకు విషాద మలుపు తిరగడంతో బాధిత కుటుంబం కన్నీటి పర్యంతమైంది. బాధితురాలి తల్లి అమ్మి తెలిపిన వివరాల ప్రకారం, మూడు తండాకు చెందిన ఆనంద్ అనే యువకుడు తన కుమార్తె లక్ష్మిని ప్రేమించి పెళ్లి చేసుకుంటానని పలుమార్లు హామీ ఇచ్చాడని తెలిపారు. ఆ హామీలను నమ్మిన తమ కుమార్తె అతడిపైనే జీవిత ఆశలు పెట్టుకుందని పేర్కొన్నారు. అయితే పెళ్లి విషయం వచ్చినప్పుడు యువకుడు తన వైఖరిని మార్చుకున్నాడని, కట్నం ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని, లేకపోతే వివాహం జరగదని చెప్పాడని ఆమె ఆరోపించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన యువతి కుటుంబ సభ్యులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. తమ ఫిర్యాదుకు తగిన స్పందన రాలేదని, ఎక్కడా న్యాయం దక్కకపోవడంతో తీవ్ర నిరాశకు గురైన లక్ష్మి చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని బాధితురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం యువతి చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రేమ పేరుతో మోసం జరిగిందా? కట్నం కోసం పెళ్లి నిరాకరించారా? అనే కోణాల్లో అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిజానిజాలను వెలికితీయాలని గ్రామస్తులు కోరుతున్నారు. బాధిత కుటుంబం మాత్రం ఒకటే ప్రశ్నిస్తోంది -- "పెళ్లి చేస్తానని నమ్మించి, చివరకు మాట మార్చిన వారికి చట్టం ఏమి చెబుతోంది?" అని. తమ కుమార్తెకు జరిగిన అన్యాయంపై సమగ్ర దర్యాప్తు జరిపి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## డిజిపి సివి ఆనంద్‌ను కలిసిన కూనంనేని



**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ ఇతర అంశాలపై చర్చించారు. సివి ఆనంద్ పాలనలో పోలీసులు మరింత సమర్థవంతంగా సేవలు అందించాలని రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా జీవించాలని కూనంనేని ఆకాంక్షించారు. కూనంనేని వెంట సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా తదితరులున్నారు.

## కలెక్టర్‌ని కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే

**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** శనివారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ దివాకర టిఎస్‌ను సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి- దయానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందజేసి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ, అమలు పై చర్చించారు. ప్రజలకు సంబంధించిన వివిధ సమస్యలను కలెక్టర్ కు ఎమ్మెల్యే వివరించారు.



# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలి..

**బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలి..: మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**వరంగల్, మే 30 (పీపుల్స్ డైరీ) :** ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని, బిఆర్ఎస్ పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 15, 16, 17 డివిజన్ల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో హన్మకొండలోని వారి నివాసంలో సమావేశమయ్యారు. పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల హక్కులకు భంగం కలిగే ఏ చర్యనైనా బీఆర్ఎస్ సమర్థవంతంగా ఎదుర్కొంటుందని స్పష్టం చేశారు. అలాగే సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టి ప్రతి ఇంటికి పార్టీని చేరువ చేయాలని పిలుపునిచ్చారు. రేపటి నుంచి డివిజన్లు, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ పరిస్థితిపై సమీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. రేపు మొగిలిచెర్ల,గోపాల్ రెడ్డి నగర్,రెడ్డిపాలెం గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసినట్లు వారు తెలిపారు. సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం

**శాయంపేట, మే 30 (పీపుల్స్ డైరీ) :** మండలశిలోని కొత్తగట్టు సింగారం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లలో సూపర్వైజర్ పుట్ట పుణ్యవతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పుణ్యవతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంగన్వాడీ విద్య సేవలు వినియోగించుకోవాలని,జూన్ మాసంలో 2 వ తేదీన అమ్మ ముద్ద కార్యక్రమం ప్రారంభమౌతుందని,ఈ కార్యక్రమ ఉద్దేశం అంగన్‌వాడీ పిల్లలకు పోషకమైన, మిశ్రమ అల్పాహార ఎంపికలను (ఉప్మా, కిచిడీ వంటివి) అందించడం ద్వారా బాల్యదశలో పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం,పిల్లలు ఎదిగే వయస్సులో చిన్న తనంలోనే ప్రైవేట్ బస్సులు ఎక్కిస్తూ, వెయ్యి ల కొలది ఫీజులు కడుతూ పిల్లలను మానసికంగా కృంగేల మన తల్లిదండ్రులే చేస్తున్నారు. ఎదిగే వయస్సులో పిల్లలకి కావలసిన పోషకాహారం, ఆటలు, పాటలు , విద్య కార్యక్రమాలు నేర్పిస్తూ ఉండే ఈ అంగన్వాడి సెంటర్లో చాలా సౌకర్యవంతంగా ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కూకిడి శివాజీ ,ఉప సర్పంచ్ కొత్తగట్టు సాయికృష్ణ చేతుల మీదుగా 5 సంవత్సరాలు నిండిన పిల్లలకి ధృవీకరణ పత్రాలు, యూనిఫాములు అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దౌడు మధుర, బలేరావు రేవతి, మామిడి సరిత, ఆశలు పెంబర్తి నీల, రమాదేవి, పిల్లలు,గర్భిణీ స్త్రీలు, బాలంతలు,తల్లిదండ్రులు,యువతి యువకులు నాగరాజు,సురేష్ ,8వ వార్డు మెంబర్ పాల్వాయి స్వర్ణ ,పెంబర్తి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీలో పాల్గొన్న మహిళా సంఘాలు



**మొగుళ్ళపల్లి, మే 30 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మహిళా శక్తి కార్యక్రమాలు. శనివారం వెలుగు మండల సమాఖ్య, ఆధ్వర్యంలో. అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్స్ మొగుళ్ళపల్లి ఆధ్వర్యంలో కార్యక్రమాలను స్వయం సహాయక సంఘాల మహిళలలచే ర్యాలీ నిర్వహించారు. మహిళా శక్తి కార్యక్రమాల్లో భాగంగా అమ్మకు అక్షరమాల, వడ్డీలేని రుణాలు ప్రభుత్వ స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు లోన్ బీమా సౌకర్యం కల్పించిందని తెలియజేశారు. ఈ ర్యాలీలో స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, తహసిల్దార్ జాలి సునీత, ఎంపీడీవో జి సురేందర్ గౌడ్, ఏపీఎం. జె.రమాదేవి, అంగన్వాడీ టీచర్స్ శ్రీమత, అనిత, రజిత, వెన్నెల, స్వప్న మండల సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, కార్యదర్శి సునీత,సీసీలు బాబురావు, శ్రీనివాస్, శ్రీనివాస్, ప్రవీణ్,ఐసిడిఎస్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, విఓఏలు , ఎంఇఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పావుశెట్టి కుటుంబానికి రైస్ మిల్లర్ల పరామర్శ



**గణపురం, మే 30 (పీపుల్స్ డైలీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పావుశెట్టి శ్రీనివాస్ తండ్రి కీ.శే. పావుశెట్టి సాంబయ్య మృతిపై జిల్లా రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శనివారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని వారి నివాసానికి వెళ్లిన రైస్ మిల్లర్లు సాంబయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. సాంబయ్య మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కోరే రవి, పెండం రేపాల్, ట్రాన్స్పోర్ట్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలన జిల్లాగా కేసముద్రం




**కేసముద్రం, మే 30 (పీపుల్స్ డైరీ) :** బాల్య వివాహాల నిర్మూలన జిల్లాగా కేసముద్రం మండలాన్ని తీర్చిద్దుతామని మండల అభివృద్ధి అధికారి అన్నారు. మహిళల భద్రత కోసమే జెండర్ రిసోర్స్ కేంద్రం, ఉచిత కుటుంబ సలహా కేంద్రం ప్రారంభించామని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని సాధికారత మండల సమాఖ్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ నిర్వహణలో ఉచిత కుటుంబ సలహా కేంద్రం – జెండర్ రిసోర్స్ సెంటర్ ఏర్పాటు చేశారు. మండల అభివృద్ధి అధికారి ఏపీఎం కృష్ణమూర్తితో కలిసి కేంద్రాన్ని ప్రారంభించారు.ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, మహిళల భద్రత, హింస నిర్మూలనకు సమాజం కలిసి పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, జోగిని వ్యవస్థ నిర్మూలనకు ఈ జెండర్ రిసోర్స్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. మహిళలు అసమానతకు గురికాకుండా ఉండాలని సూచించారు. మహిళలకు న్యాయం చేసేందుకు ఇలాంటి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ అంతరించిపోతున్న తరుణంలో ప్రభుత్వం ఇలాంటి రిసోర్స్ కేంద్రం ప్రారంభించడం మంచి పరిణామమన్నారు. జెండర్ కేంద్రంలో పనిచేసే జెండర్ కమిటీ సభ్యులు ఓపికతో, నిష్పక్షపాతంగా మహిళలకు న్యాయం చేయాలని కోరారు. ఆడపిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయడం, బాల్య వివాహాల అరికట్టడం, మహిళలపై హింస ఎదుర్కోవడం, కుల మత భేదాలు నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.సామాజిక ఎజెండా భాగంగా గృహింస నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం, మద్యపాన నియంత్రణ, మానవ అక్రమ రవాణా నివారణ, మూఢ నమ్మకాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలకు 21 ఏళ్లు వచ్చిన తర్వాత వివాహాలు చేయాలని జెండర్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఉల్లాస్ కార్యక్రమంలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన వాలంటీర్లు, అభ్యాసకులు, సిబ్బందిని సన్మానించారు.

పీపుల్స్ డైరీ
కరీంనగర్
ఆదివారం, 31 మే 2026
సంపుటి : 18, సంచిక : 90




## నకిలీ విత్తనాల నియంత్రణలో రైతుల అప్రమత్తతే కీలకం : ఎంఏఓ నరసింహారావు

**ఏన్కూర్, మే 30 (పీపుల్స్ డైరీ) :** ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని నకిలీ విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు సూచించారు. శనివారం ఏన్కూర్ మండల పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, లేబుల్, ట్యాగ్, గడువు తేదీ వివరాలను పరిశీలించాలని రైతులకు సూచించారు. నకిలీ విత్తనాల విక్రయాలు, అక్రమ నిల్వలపై సమాచారం ఉంటే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. నాణ్యమైన విత్తనాల వినియోగంతోనే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. పంట అవశేషాలను తగల పెట్టకుండా వేస్ట్ డీకంపోజర్ వాడి వ్యర్థాన్ని అర్థంగా మార్చుకోవాలని భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లహరి, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, హోంగార్డ్ ఇస్మాయిల్ పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఆదర్శ రైతు మేడ ధర్మారావు మాలోత్ మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటికాలిపై నిలబడి వీవోఏల వినూత్న నిరసన



**ఏన్కూర్, మే 30 (పీపుల్స్ డైరీ) :** ఏన్కూర్ లో ఐకేపీ వీవోఏల నిరవధిక సమ్మె 9 వ రోజు వినూత్నంగా కొనసాగింది. జేఏసీ మండల అధ్యక్షుడు జంపాల రమేష్ ఆధ్వర్యంలో వీవోఏలు ఒంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి గోరంట్ల చంద్రావతి, కమతం ఝాన్సీ, హైమావతి, కవిత,బేబీ, కోటేశ్వరరావు,నరసింహారావు, శాంతారావు, వీవోఏలు పాల్గొన్నారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రధాన డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగుతుందని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని వీవోఏలు కోరారు.

## ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు సన్మానం



**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్‌శాఖకు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియా డారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినం దించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ఐలు కామరాజు, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అరుదైన గౌరవం అందుకున్న ఎంపిఓ



**మొగుళ్ళపల్లి, మే 30 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో. మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న యు. సుభాష్ చంద్రబోస్ గిన్నిస్ అఛీవర్స్ మీట్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలిలో. విక్టరీ ఆడిటోరియంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించిన గిన్నిస్ 'అచీవర్స్ మీట్' లో మొగుళ్ళపల్లి మండల పంచాయతీ అధికారి యు. సుభాష్ చంద్రబోస్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 2న హైదరాబాద్‌లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధుల సమక్షంలో ఒక బృహత్తర సంగీత కార్యక్రమం జరిగింది. ఇందులో ప్రపంచవ్యాప్తంగా 22 దేశాల నుండి సుమారు 2,000 మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొని, గంటపాటు విరామం లేకుండా కీబోర్డ్ వాయించి సరికొత్త రికార్డు సృష్టించారు.

**ప్రతిభావంతుల్లో ఒకరిగా...**

ఈ అంతర్జాతీయ స్థాయి పోటీలో అద్భుత ప్రతిభ కనబరిచిన 777 మంది ఉత్తమ వాయిద్యకారులను గిన్నిస్ ప్రతినిధులు ఎంపిక చేశారు. అందులో తెలంగాణకు చెందిన మొగుళ్ళపల్లి మండల పంచాయతీ అధికారి యు. సుభాష్ చంద్రబోస్ ఒకరిగా నిలిచి ప్రత్యేక గుర్తింపు సాధించారు.

**ఘనంగా సత్కారం...**

ఈ అచీవర్స్ మీట్ సందర్భంగా మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టిన్ దండింగి, సుభాష్ చంద్రబోస్ స్వయంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అచీవర్ సర్టిఫికేట్‌ను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. వృత్తిరీత్యా పంచాయతీ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే, సంగీతంపై ఉన్న మక్కువతో అంతర్జాతీయ వేదికపై గిన్నిస్ రికార్డు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సుభాష్ చంద్రబోస్ ప్రతిభను గుర్తిస్తూ పలువురు ప్రముఖులు, సహచర అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మొక్కజొన్న కొనుగోళ్లతో నెరవేరిన నమ్మకం

## వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో రికార్డు స్థాయిలో మొక్కజొన్న కొనుగోలు..

### రెండున్నర లక్షల బస్తాలను గోదాములకు తరలించిన అధికారులు..

### మంత్రి తుమ్మలకు రైతుల కృతజ్ఞతలు



**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** మొక్కజొన్న రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసింది. రైతులు పండించిన ధాన్యం నిల్వల్లోనే ఉండిపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ప్రకటించిన హామీని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు, అధికార యంత్రాంగాన్ని నిరంతరం అప్రమత్తం చేస్తూ కొనుగోళ్లు సజావుగా జరిగేలా పర్యవేక్షించారు. దీంతో రైతుల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగింది.

**రికార్డు స్థాయిలో కొనుగోళ్లు..**

వెంకటాయపాలెం సొసైటీ పరిధిలో సుమారు రెండున్నర లక్షల బస్తాల మొక్కజొన్నను కొనుగోలు చేశారు. ఈ ధాన్యాన్ని గోదాములకు తరలించేందుకు దాదాపు 300 లారీలు, ట్రాక్టర్లను వినియోగించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా వేగంగా తరలింపు చేపట్టారు, రైతులు తమ పంటను విక్రయించేందుకు రోజులు తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి లేకుండా చూశారు,

**ఖాతాల్లోకి నేరుగా నగదు..**

కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించిన చెల్లింపులను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకున్నారు. పారదర్శకంగా నిధులు అందే విధంగా వ్యవస్థను అమలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన ప్రతి బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించనుంది. దీంతో రైతులకు ఆర్థిక భరోసా లభించనుంది. చెల్లింపుల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు, ఈ నిర్ణయం రైతు కుటుంబాలకు ఊరటనిచ్చింది.

**అల్లిపురంలో ఆనందోత్సవం..**

మొక్కజొన్న కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంతో అల్లిపురం గ్రామంలో రైతులు సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో స్వీట్లు పంచుతూ వేడుకలను జరుపుకున్నారు, ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచిందని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారి సేవలను గుర్తిస్తూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాయ పాలెం సొసైటీ అధ్యక్షుడు రావూరి సైదుబాబు, కార్యదర్శి తిరుపతిరావు పాల్గొన్నారు. రైతుల తరఫున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రావూరి నాగరాజు, గుండె ఆదినారాయణ, పులిమల్ల నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. మాదినేని సతీష్, పత్తిపాటి శ్రీను, సంక్రాంతి ప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దమ్మాలపాటి సైదులు, రావూరి వీరయ్య, రావూరి చిన్న రామయ్య కూడా సంబరాల్లో భాగమయ్యారు. రైతుల సంక్షేమం కోసం తుమ్మల నాగేశ్వరరావు చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు,

# ప్రజా వ్యతిరేక విధానాలను మోడీ ప్రభుత్వం విడనాడాలి

## పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలినీ మాస్ లైన్ నిరసన



**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జాతీయ కమిటీ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివా రం అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన ప్రదర్శన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందన్నారు. అంతర్జాతీయం గా క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నా ఇంధన ధరలు పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెంటనే పెట్రోల్ డీజిల్ గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. ఎస్.ఐ.ఆర్ పేరుతో తమ పార్టీని భిన్నిస్తున్న వారి ఓటు హక్కును కాలరాసే కుట్రలు చేయడం బీజేపీ నాయకత్వంలోని మోడీ ప్రభుత్వం మానుకోవాలన్నారు. వెంటనే ఎస్.ఐ.ఆర్ ను రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సివై.పుల్లయ్య, జి.రామయ్య, ఆవుల అశోక్, బశీదెల వెంకయ్య, మలీదు నాగేశ్వరరావు, శిరోమణి, ఝాన్సీ, శోభ, కే.శ్రీను, యాదగిరి, నరసింహారావు, లక్ష్మణ్, సుజాత, లక్ష్మి, రాకేష్ కే.శ్రీను, లెనిన్, రమేష్, చంటి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాప్ కేసులో పూర్వ తహసిల్దారు నరసింహారావుకు జైలు శిక్ష

**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** 2011లో నేలకొండపల్లి తహసిల్దారుగా పనిచేస్తున్న గుండ్ల నరసింహారావు వ్యవసాయ భూమికి ఎన్ఓసి జారీ చేయడానికి మూడు వేల రూపాయలు లంచం అడగగా, దీంతో బాధితుడు ఏసీబీ ని సంప్రదించాడు. ఎసిబి సిఐ వెంకటేష్ ఆధ్వర్యంలో 2011లో తాసిల్దార్ ను అరెస్ట్ చేశారు, అనంతరం శుక్రవారం 2026 మే 29వ తేదీన తాసిల్దార్ కు వరంగల్ ఏసీబీ కోర్టు జడ్జి కే.దేశ్ పాండే రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించారు. ఈ ప్రాసిక్యూషన్ కు ప్రస్తుత ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎసిబి డిఎస్పి వై. రమేష్, సిఐ శేఖర్, ఈ కేసులో పిపి జ్యోతి రెడ్డి, కోర్ట్ కానిస్టేబుల్ నరసింహారావు, తదితరులు సహకరించారు.

## సిఎంను దూషించినందుకు కేసు పెట్టిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం, మే 30 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ పతే మహమ్మద్, మేకల మల్లిబాబు యాదవ్ లను వ్యక్తిగతంగా అసభ్యకరంగా దూషిస్తూ వాయిస్ మెసేజ్ వాట్సాప్ గ్రూపులలో కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన దేవండ్ల సీతారాములు అనే వ్యక్తి పెట్టడం వలన అతనిపై కామేపల్లి పోలీస్ స్టేషన్లో 296(బి),351, 352(బి) బిఎన్ఎస్ సెక్షన్ల క్రింద కేసు నమోదయింది. శుక్రవారం నాడు రాత్రి 10 గంటలకు రాంరెడ్డి వెంకట్ రెడ్డి సైన్యం, కామేపల్లి బీసీ వాట్సాప్ గ్రూపులలో వ్యక్తిగతంగా దూషిస్తూ మెసేజ్ పెట్టడం జరిగింది. దీనిపై ఫిర్యాదు చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్ ను వివరణ అడగ్గా కావాలని కొంతమంది కాంగ్రెస్ పార్టీని పలుచన చేయాలని, ఇటీవల మండలాధ్యక్షులుగా నియమితులైన గుజ్జర్లపూడి రాంబాబు సన్మాన కార్యక్రమానికి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదిలి రావడం జీర్ణించుకోలేక వ్యక్తిగతంగా ఎదురుగా ఉండి మాట్లాడలేని కొంతమంది ఇలా చేయడం దురదృష్టకరమని, దీనిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం, ఎఫ్ఐఆర్ ఫైల్ చేసినట్లు తెలిపారు.


# భక్తిశ్రద్ధలతో హజ్రత్ ఇమాం షావలి ఉర్సు మహోత్సవం



**మహబూబాబాద్, మే 30 (పీపుల్స్ డైరీ) :** మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈదులపూసపల్లి వద్ద అత్యంత వైభవంగా జరు గుతున్న 'హజ్రత్ ఇమాం షావలి ఉర్సు మహోత్సవం' భక్తులతో కిటకిటలాడుతోంది. ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో భాగంగా దర్గాను దర్శించుకుని, బాబా ఆశీస్సులు పొందేందుకు వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ ఉర్సు మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం సాలర్ బేగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున 'మహా అన్నదాన కార్యక్రమం' ఏర్పాటు చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు మీర్జా ఆలిం బేగ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా, విశాల హృదయంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రుచికరమైన భోజన సదుపాయాన్ని సమకూర్చారు. ఈ మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్ హాజరై, తన చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా భక్తులకు ఆహారాన్ని వడ్డించి అందరిలో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రమేష్ మాట్లాడుతూ.. కులమతాల కు అతీతంగా జరిగే ఇలాంటి ఉత్సవాలు సమాజంలో సోదరభావాన్ని, శాంతి సామరస్యాలను పెంపొందిస్తాయని కొనియాడారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే వందలాది మంది భక్తుల ఆకలి తీర్చేందుకు సాలర్ బేగ్ ట్రస్ట్, ముఖ్యంగా దాని అధ్యక్షులు మీర్జా ఆలిం బేగ్ తీసుకున్న చొరవను, వారి సామాజిక సేవను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అన్నదానానికి మించిన దానం లేదని, సమాజ శ్రేయస్సు కోసం ఇలాంటి పుణ్యకార్యాలు నిరంతరం కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహ్మద్ ఫరీద్, బోనగిరి మాధవ్, అజీజ్ బేగ్, అసాద్ అలీ ఖాన్, రజాఖ్ తదితర ప్రముఖులతో పాటు ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘనంగా సన్మానం



**ఇల్లందు భద్రాద్రి కొత్తగూడెం మే 30 (పీపుల్స్ డైరీ) :** రానున్న వర్షాకాలంలో పట్టణ ప్రజలకు వరదల వలన ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం అధికారులకు సూచించింది. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం అత్యంత ప్రాధాన్యతతో కూడిన వాతావరణంలో జరిగింది. ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, ప్రజారోగ్యానికి సంబంధించిన 9 ముఖ్యాంశాలతో కూడిన తీర్మానాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ముఖ్యంగా పట్టణంలోని బుగ్గవాగు పరిసర ప్రాంతాల్లో వరద ముప్పు పొంచి ఉన్న లోతట్టు ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కౌన్సిల్ నిర్ణయించింది. భారీ వర్షాలు కురిసినప్పుడు ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీల పూడికతీత, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పాలకవర్గం, అధికారులు సుదీర్ఘంగా చర్చించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బదిలీపై వెళ్తున్న అధికారులకు వీడ్కోలు:సమావేశం అనంతరం, ఇల్లందు మున్సిపాలిటీలో సుదీర్ఘ కాలం సేవలందించి బదిలీపై వెళ్తున్న మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, మున్సిపల్ ఫిట్టర్ ఉట్ల ఈశ్వరయ్య, జవాన్ మాట్ల శ్రీనులను మున్సిపల్ పాలకవర్గం, అధికారులు ఘనంగా సత్కరించారు. విపత్కర పరిస్థితుల్లో వారు అందించిన సేవలను కొనియాడుతూ, శాలువాలు కప్పి జ్ఞాపికలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మన్ పెండేల రాజు, కౌన్సిలర్లు కొర్లపాటి శివ కిరణ్, మెరుగు కార్తీక్, రంప రమ్య, దండు సారయ్య, కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పర్రె స్వర్ణలత, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, డి ఈ మురళి, ఏఈ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com